

# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 9, నవంబర్ 2023 16 పేజీలు


## సిఎం అభ్యర్థులందరూ ఉత్తర తెలంగాణ నుంచే పోటీ



**కేసిఆర్, రేవంత్ రెడ్డి, డాక్టర్ వివేక్, బండి సంజయ్, ఈటెల రాజేందర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ అందరూ ఇక్కడ వారే**

**స్వరాష్ట్రంలో ఉత్తర తెలంగాణకు పెరిగిన ప్రాధాన్యత**

2 లో..

**గోదావరిఖని, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికలలో గెలిచి ముఖ్యమంత్రి సీటుపై కూర్చుండే అర్హత గల ముఖ్య నాయకులు ఉత్తర తెలంగాణ ప్రాంతం నుంచి పోటీ పడటం గమనార్హం. ఈ నెల 30వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా 119 అసెంబ్లీ నియోజక వర్గాలలో ఎన్నికలు జరుగుతాయి. అందులో తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన ఉత్తర తెలంగాణ జిల్లాలైనా కామారెడ్డి, కరీంనగర్, హుజూరాబాద్, చెన్నూర్ తదితర నియోజక వర్గాలలో పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నారు.

## బీజేపీ వస్తే బీసీల్లోని పేద వ్యక్తి సిఎం అవుతారు



2లో...

- ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను చీల్చి గెలవాలని బీఆర్ఎస్ కుట్ర చేస్తుంది
- ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతున్న బీజేపీకి మద్దతివ్వండి
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్

**కరీంనగర్ ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పట్ల తీవ్రమైన వ్యతిరేకత నెలకొందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ తెలిపారు. ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను చీల్చి అధికారంలోకి రావాలని ముఖ్యమంత్రి కేసీఆర్ కుట్ర చేస్తున్నారని అన్నారు. అందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు పెద్ద ఎత్తున డబ్బులు పంచారని ఆరోపించారు.

## ధాన్యం కోనుగోళ్లలో దాగుడుమూతలు

**పచ్చి వడ్ల సాకు చెప్పి.. రైతులను మోసం చేస్తున్న ఐకెపి కేంద్రాలు, రైస్‌మిల్లర్లు**

**క్వింటాకు 4-6కిలోల తరుగు.. వారం రోజుల నుండి పడిగాపులు కాస్తున్న రైతులు**



2 లో..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** అతివృష్టి, అనావృష్టితో కొట్టిమిట్టాడిన రైతన్నలకు సుమారు 15 రోజులుగా వరికోతలు జరుగుతుండడంతో నాలుగు రోజుల క్రితం సహకార సంఘాల ఆధ్వర్యంలో ఐకెపి కేంద్రాలను ప్రారంభించారు. దీనికి తోడు సందట్లో సడెమియా అన్నట్లుగా రాజకీయ ఎన్నికలు తోడవడంతో నాయకులు రైతుల బాగోగులు కానీ, వరిధాన్యం కొనుగోళ్లను కన్నెత్తి చూసే తిరికలేదు. ఈ అధికార యంత్రాగానికి సరియైన బాధ్యత లేకపోవడంతో హుజురాబాద్ నియోజకవర్గంలో వరిధాన్యం కొనుగోళ్లు ఇష్టారాజ్యంగా కొనసాగుతుండడంతో రైతులు నిట్ట నిలువున మునుగుతున్నారు.

## ఎన్నికల్లో సూక్ష్మ పరిశీలకుల పాత్ర కీలకం

2 లో..



- నిబంధలను అతిక్రమిస్తే ఉన్నతాధికారుల దృష్టికి తేవాలి
- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 08, ప్రభాతవార్త :** నవంబర్ 30న నిర్వహించే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌లో సూక్ష్మ పరిశీలకుల పాత్ర కీలకమని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి అన్నారు. బుధవారం సిరిసిల్ల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్‌లో ఎన్నికల విధులు, బాధ్యతలపై జిల్లాలోని 123 మంది సూక్ష్మ పరిశీలకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

# ధాన్యం కొనుగోళ్లలో దాగుడుమూతలు

మొదటి పేజి తురువాయి..



వివరాల్లోకి వెళ్తే ప్రభుత్వం రైతాంగానికి క్వింటాల్ గ్రేడ్- ఏ రకానికి 2200 రూపాయలు, గ్రేడ్ బి రకానికి 2180 చెల్లిస్తుండగా, అటు ఐకెపి కేంద్రాలలోను, ఇటు రైతులు మిల్లులలోను వడ్లు పచ్చిగా ఉన్నాయంటూ.. తాలు ఉన్నయంటూ.. వడ్లు ఎండలేవని అనేక కుంటిసాకులు చెబుతూ రైతులను తరుగు పేరిట క్వింటాకు 4-6 కిలోల వరిధాన్యాని కటింగ్ పేరిట దోచుకుంటున్నారని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాలుగు రోజుల నుండి తాలు పేరున 40కిలోల సంచికి 2కిలోల చొప్పున తరుగు తీసారు. మంగళవారం సాయంత్రం చిరుజల్లులు పడడంతో వరిధాన్యం తడవకుండానే తడిసింది అంటూ.. బుధవారం ఉదయం 10గంటల నుండి ఐకెపి కేంద్రాలలో తరుగు పేరిట కిలోలకు బదులు మరో కిలో పెంచి క్వింటాల్‌కు ఆరు కిలోల తరుగు తీస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేసారు. హుజురాబాద్, జమ్మికుంట, కమలాపూర్, ఇల్లందకుంట, వీణవంక మండలాల పరిధిలో ఐకెపి కేంద్రాల వరిధాన్యం తూకాల వద్ద సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఐకెపి కేంద్రాల వద్ద వరిధాన్యం తూకం వేయవల్సి ఉండగా, ఐకెపి కేంద్రాల వారు సంచులు నింపి నేరుగా కేటాయించబడ్డ రైస్‌మిల్లులకు పంపుతున్నారని, రైస్ మిల్లులలో ఉన్న వేబ్రిడ్జిలలో సరియైన తూకాలు నిక్కశ్చితంగా ఉండడం లేదని, రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఎన్నికల ధ్యాసలో పడిపోయిన ప్రజాప్రతినిధులు, అధికారులు రైతులను పట్టించుకోవడం లేదని వారు వాపోతున్నారు.

**రైస్ మిల్లర్ల నిలువు దోపిడి..** హుజురాబాద్ నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వం నుండి ఇప్పటికే గత రబీ సీజన్ వరకు సిఎంఆర్ కింద 5మండలాల పరిధిలో వందకోట్ల రూపాయలకు పైగా ప్రభుత్వం కొనుగోలు చేసిన వరిధాన్యం అమ్ముకున్న కొందరు మిల్లర్లు ఆ ధాన్యం కింద ఇప్పటికి బియ్యం ప్రభుత్వానికి అప్పగించగా పోగా, ఇప్పుడు మళ్లి తిరిగి అధికారుల అండదండలతో ఈ ఖరీఫ్ సీజన్‌లో సైతం యధావిదిగా వరిధాన్యం సిఎంఆర్ కింద మిల్లులలో దించుకుంటున్నారు. మరికొందరు రైతులు కుటుంబ పరంగా డబ్బు అవసరమున్న రైతు కుటుంబాలు నేరుగా రైస్ మిల్లుల వద్దకు వెళ్లి అమ్ముకోవడానికి ఓడికడితే.. పచ్చి వడ్ల పేరిట మిల్లర్లు పచ్చి మోసాలకు పాల్పడుతూ క్వింటాల్‌కు 22వందలు చెల్లించవల్సి ఉండగా, కేవలం 1700-1800రూపాయలు మాత్రమే చెల్లిస్తు, క్వింటాల్‌కు ఒక రైతును 400-500 రూపాయల వరకు నిట్టనిలువున దోపిడి చేస్తున్నారని రైతులు లబోదిబో మంటున్నారు. అయినప్పటికి రైస్ మిల్లుల దోపిడిని అధికారులు అరికట్టలేకపోతున్నారు. నియోజకవర్గ పరిధిలో సంపన్నులైన పలువురు రైస్‌మిల్లర్లు గ్రామాలలో ఈ ఖరీఫ్ సీజన్‌లో సంబమషూరి, ఆర్ఎన్ఆర్, జై శ్రీరాం లాంటి సన్న రకాలుకు చెందిన వరిధాన్యాన్ని బ్రోకర్ల ద్వారా రైతులను మిల్లులకు రప్పించుకుని క్వింటాల్‌కు 2300 నుండి 2400 రూపాయలు కొనుగోలు చేస్తూ, బయట ప్రాంతాలకు 2800రూపాయలకు క్వింటా చొప్పున క్యానావాసింగ్ బ్రోకర్ల ద్వారా బయటి ప్రాంతాలకు అధిక లాభాలకు అమ్ముకుంటుండగా, కొందరు రైస్‌మిల్లర్లు 100-200 లారీల వరకు రైస్‌మిల్లులలో నిల్వ చేస్తున్నారు. ఇప్పటికైనా రైస్ మిల్లర్ల దోపిడి నుండి రైతాంగాన్ని రక్షించాలని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**రైతుల ఆవేదన.. సర్కార్ పట్టించుకోవాలే:** హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామానికి చెందిన మిడిదొడ్డి సురేష్ గత నాలుగు రోజులుగా ఐకెపి కేంద్రం వద్ద తూకాల కోసం పడిగాపులు కాస్తున్నానని, వరిధాన్యం తేమ పేరిట నిన్నటి వరకు క్వింటాల్‌కు 4కిలోలు కటింగ్ చేసిన ఐకెపి సిబ్బంది మంగళవారం సాయంత్రం కురిసిన నాలుగు చినుకులకు వరిధాన్యం తడిసిదంటూ సంచి మూడు కిలోల చొప్పున క్వింటాల్‌కు 6కిలోల వరిదాన్యం కట్ చేస్తున్నారని, దీని వల్ల రైతులు మోసపోతున్నారని సురేష్ ఆవేదన వ్యక్తం చేసారు. సర్కార్, ఐకెపి కేం ద్రాలపై దృష్టి పెట్టాలని రైతులు మోసపోకుండా చూడాలని సురేష్ ఆవేదన వ్యక్తం చేసారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని సుగుణ మాట్లాడుతూ సంచికి కిలో మాత్రమే కటింగ్ తీసుకున్నమన్న కటింగ్ 4-6 కిలోలు కట్ చేసుకోవడం రైతుల కష్టాన్ని దోచుకోవడమేనని ఆమె ఆవేదన వ్యక్తం చేసారు. ఇప్పటికైనా సర్కార్ రైతుల కోసం ఆలోచించి క్వింటాకు 2కిలోల కంటే ఎక్కువ తరుగు తీసుకోరాదని సుగుణ విజ్ఞప్తి చేసారు.







# సిఎం అభ్యర్థులందరూ ఉత్తర తెలంగాణ నుంచే పోటీ

మొదటి పేజి తురువాయి..

ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కామారెడ్డి నియోజక వర్గం నుంచి బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తుండగా, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేవంత్ రెడ్డి కూడా పోటీ చేయడం అత్యంత ప్రాధాన్యత కలిగి ఉంది. అలాగే మరో జాతీయ పార్టీ సిఎం అభ్యర్థులుగా ఆశించే బండి సంజయ్‌కుమార్ కరీంనగర్ నుంచి, ఈటెల రాజేందర్ హుజూరాబాద్ నియోజక వర్గం నుంచి పోటీ చేస్తుండగా, మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజక వర్గం ఉంచి కూడా సిఎం, డిప్యూటీ సిఎంగా బరిలో ఉండబోయే డాక్టర్ వివేక్ కూడా చెన్నూరు నియోజక వర్గం నుంచి పోటీ చేస్తున్నారు. అలాగే బిఎస్‌పి పార్టీ మెజారిటీ సాధిస్తే సిఎం పదవీ ఆశించే ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ కూడా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ కాగజ్ నగర్ నియోజక వర్గం నుంచి పోటీ చేస్తున్నారు. అంటే రాష్ట్రంలో కాబోయే ముఖ్యమంత్రి ఉత్తర తెలంగాణ జిల్లాలైన ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల నుంచి పోటీ పడుతున్నారు. స్వరాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణలో ఇతర తెలంగాణ ప్రజల తీర్పుతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి కాబోతున్నారు. ఒకప్పుడు పీపుల్ ఐస వార్ గ్రూప్ ప్రభావం తీవ్రంగా ఉండేది. అప్పుడు ఉమ్మడి రాష్ట్ర రాజకీయాలలో ఎంతో కీలకమైన పాత్ర పోషించారో ఈ రోజు కూడా ఉత్తర తెలంగాణ ప్రజలు అదే స్థాయి ప్రాధాన్యత కలిగి ఉన్నారని పలువురు తెలంగాణవాదులు భావిస్తున్నారు.

# బిఆర్ఎస్‌కు మూడోసారి పట్టం కట్టండి

## - బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు

*రాయపర్తి, నవంబర్ 8, ప్రభాతవార్త*

బిఆర్ఎస్‌కు మూడో సారి పట్టం కట్టి మరో మారు కేసిఆర్‌ను ముఖ్యమంత్రిని చేయాలని పాలకుర్తి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుదవారం మండలంలోని రాగన్నగూడెం, గణేష్ కుంటతండా, జేతురామ్‌తండా, జింకురామ్‌తండా, కేశవపురం, ఎర్రకుంట తండా, ఆరెగూడెం, కొలనుపల్లి, పోతిరెడ్డిపల్లి, జయరామ్‌తండా, వాంకుడోతు తండా, పణ్యానాయక్‌తండాలలో విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మంత్రికి ప్రజలు కోలాటాలు బతుకమ్మలతో మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కేసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. అవన్నీ కొనసాగాలంటే తిరిగి బీఆర్ఎసల్‌లను అధికారంలోకి తేవాలని ఆయన చెప్పారు. సీఎం కేసిఆర్ సాహసోపేతం నిర్ణయాలు తీసుకొని రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దారన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందన్న ఆలోచనతో వ్యవసాయానికి నిరంతర విద్యుతో సరఫరాతో పాటు కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి ప్రతి ఎకరాకు సాగు అందిస్తున్నారన్నారు. గ్రామాల నుంచి వలస వెళ్లిన రైతులు తిరిగొచ్చి వ్యవసాయం చేసుకుంటున్నారన్నారు. ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పీటిసి రంగుకుమార్‌గౌడ్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్లా సుధీర్‌రెడ్డి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, జిల్లా పార్టీ నాయకులు వనజ రాణి, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎండి. నయీమ్, గబ్బెట బాబు, ఉండేటి సతీష్, మార్గం సారంగం, ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుగులోతు జాజునాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సర్పంచ్ గారే నర్సయ్య, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి. ఉస్మాన్, పార్టీ నాయకులు చందునాయక్, యూత్ నాయకులు సంకినేని ఎల్లస్వామి, ఉబ్బని సింహాద్రి, బల్లెం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ వస్తే బీసీల్లోని పేద వ్యక్తి సిఎం అవుతారు



మొదటి పేజి తురువాయి..

కరీంనగర్‌లోనూ సర్కార్ వ్యతిరేక ఓట్లను చీల్చే కుట్ర జరుగుతోందన్నారు. కరీంనగర్ ప్రజలెవరూ మోసపోవద్దని, బీఆర్ఎస్ పాలనలో భూకబ్జాలు, డ్రగ్స్, కమీషన్ల దందాతో కరీంనగర్ అల్లాడుతున్న సంగతిని గుర్తుంచుకోవాలన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే బీసీల్లోని పేదవర్గాలకు చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి అవుతారని చెప్పారు. బుధవారం కరీంనగర్ పాతబజార్ శివాలయం నుండి కాపువాడ, మంగలివాడ, మారుతినగర్‌లో బండి సంజయ్ రెండవ రోజు పాదయాత్రలో ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి రోజు ప్రజలను కలుస్తున్నానని, వాతావరణం పూర్తిగా బీజేపీకి అనుకూలంగా ఉందన్నారు. బీఆర్ఎస్ పట్ల రాష్ట్ర ప్రజల్లో వ్యతిరేకత ఉందన్నారు. అంతకంటే రెట్టింపు వ్యతిరేకత కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి పట్ల ఉందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపిస్తే అమ్ముడుపోతారని, కేసీఆర్ స్వయంగా పైసలిచ్చి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని చూస్తున్నారని విమర్శించారు. కరీంనగర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి ఓడిపోవడం ఖాయమని తేలిపోయిందన్నారు. ప్రజలు దయచేసి ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను చీల్చవద్దని కోరారు. ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతున్న బీజేపీకి ఓటేసీ అధికారంలోకి తీసుకురావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బీజేపీ అధికారంలోకి వస్తే బలహీనవర్గాల్లోని పేద వ్యక్తి ముఖ్యమంత్రి అవుతారని తెలిపారు. బీజేపీ పార్టీలో పేద సామాజికవర్గానికి చెందిన నరేంద్ర మోడీ ప్రధాని అయ్యారని గుర్తు చేశారు. అదే తరహాలో తెలంగాణలో బీసీల్లో పేద వ్యక్తి సీఎం అవుతారని స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో ప్రధాని మోడీ బీసీ ఆత్మ గౌరవ సభకు వచ్చి పేదల పక్షాన నిలిచారన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల్లో బీసీ వ్యతిరేక డిఎన్ఏ ఉందన్నారు. కేసీఆర్ సర్కార్‌లో బీసీల్లో 3 గురికి మాత్రమే మంత్రులుగా అవకాశం కల్పించారని తెలిపారు. కేసీఆర్ కుటుంబంలో మాత్రం అందరికీ పదవులిచ్చారని ఆరోపించారు. కేసీఆర్‌కు ఏ మాత్రం దళిత, బడుగు, బలహీన వర్గాల పట్ల చిత్తశుద్ధి ఉన్నా బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజికవర్గానికి చెందిన నేతను ముఖ్యమంత్రిగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం తెలంగాణకు కేటాయించిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లిస్తోందన్నారు. ఈడీ, సీబీఐ కేంద్ర దర్యాప్తు సంస్థలు, బీజేపీకి సంబంధం లేదన్నారు. ఎవరు తప్పు చేసిన ఆధారాలుంటే విచారణ జరిపి చర్యలు తీసుకుంటాయనీ తెలిపారు. నరేంద్రమోడీ ప్రభుత్వం అవినీతిపరులను ఉపేక్షించబోదన్నారు. గంగులను ఓడించేందుదకు సొంత పారీట నేతలే యత్నిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను చీల్చి గెలవాలని బీఆర్ఎస్ చూస్తోందని, డబ్బులను వెదజల్లుతోందని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతల అరాచకాలకు ఒక్కసారి గుర్తు చేసుకోవాలన్నారు. భూకబ్జాలు, డ్రగ్స్, గంజాయి, కమీషన్ల దందాతో కరీంనగర్‌ను స్వరనాశనం చేశారని తెలిపారు. కరీంనగర్‌ను కాపాడుకోవాల్సి న సమయం వచ్చిందని, ప్రజలంతా బీజేపీ మద్దతిచ్చి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో సూక్ష్మ పరిశీలకుల పాత్ర కీలకం

మొదటి పేజి తురువాయి..

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సూక్ష్మ పరిశీలకులు సాధారణ పరిశీలకులు కంట్రోల్‌లో పని చేస్తారని తెలిపారు. గుర్తించిన పోలింగ్ కేంద్రాలలో వీరు విధులు నిర్వర్తించాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ రోజు ఎన్నికల సంఘం నియమావళిని ఎవరైనా అతిక్రమిస్తున్నారా అనే అంశాలను సూక్ష్మ పరిశీలకులు పరిశీలించాలన్నారు. మాక్ పోల్ నిర్వహణ, ఓటర్ల గుర్తింపు కార్డు లేదా ఎన్నికల సంఘం నిర్దేశించిన కార్డుల ప్రకారం జరుగుతున్నదీ లేనిదీ పరిశీలించాలన్నారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగుతోందా లేదా ఎక్కడైనా ఏమైనా సమస్యలు ఉన్నాయా, ఎన్నికల నియమావళి అమలు, తదితర విషయాలను సూక్ష్మంగా పరిశీలించాలన్నారు. ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే ఉన్నతాధికారుల దృష్టికి సాదారణ పరిశీలకుల దృష్టికి తేవాలని కలెక్టర్ వివరించారు. పోలింగ్ రోజున పరిశీలించిన అంశాలను వారికి ఇచ్చిన పార్మాట్‌లో నింపి అబ్జర్వర్‌కు అందజేయలన్నారు. సూక్ష్మ పరిశీలకుల నివేదికల ఆదారంగానే కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయాలు ఆదారపడి ఉంటాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి పిబి శ్రీనివాస చారి, మాస్టర్ ట్రైనర్‌లు తదితరులు పాల్గొన్నారు.



# మోసపూరిత మాటలను నమ్మి మోసపోవద్దు

**- అవకాశం ఇవ్వండి... అభివృద్ధి చేసి చూపిస్తా**
**- రామగుండం బిజెపి అభ్యర్థి కందుల సంధ్యారాణి**

గోదావరిఖని, ప్రభాతవార్త.

మోసపూరిత నాయకుల మాటలను నమ్మి ప్రజలు మళ్లీ మోసపోవద్దని, తనకు ఒక్క అవకాశం ఇస్తే... అభివృద్ధి చేసి చూపిస్తానని రామగుండం బిజెపి అభ్యర్థి కందుల సంధ్యారాణి అన్నారు. గోదావరిఖని జీఎం కాలనీ, విద్యానగర్, లెనిన్ నగర్‌లలో ఆమె బుధవారం ప్రజా ఆశీర్వాద యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రామగుండంలో అభివృద్ధి కేవలం నాయకుల మాటలకే పరిమితం అయ్యిందని అన్నారు. ఇలాంటి నాయకులకు బుద్ధి చెప్పే సమయం వచ్చిందని, రామగుండం అవినీతి రహిత రామగుండంగా తీర్చిదిద్దు కోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఇప్పటికే ప్రజలు వివిధ సమస్యలతో ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, స్థానిక నాయకుడు మాత్రం అవినీతిపైనే దృష్టి సారిస్తున్నారని ఆరోపించారు. రామ గుండంలో బిజెపిని గెలిపిసే అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించడంతోపాటు నియోజక వర్గ అభివృద్ధి కృషి చేస్తానని అన్నారు. సామాన్య మహిళా బిజెపి పార్టీ నుంచి పోటీ చేస్తున్న తనకు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.



# సింగరేణి కార్మికులను మరోసారి మోసం చేయాలని చూస్తున్న కెసిఆర్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి కార్మికులను సిఎం కెసిఆర్ మరోసారి మోసం చేయాలని చూస్తున్నాడని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. బుధవారం యైటింక్లయిన్‌కాలనీ ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సింగరేణి కార్మికుల ఇన్‌కంట్యాక్స్ రద్దు చేయిస్తామని అన్నారు. మంథని, పెద్దపల్లిలో మంగళవారం జరిగిన బిఆర్ఎస్ సభలో కెసిఆర్ బొగ్గు గనులను కేంద్రం ప్రైవేటీకరణ చేస్తుందని, కాంగ్రెస్ సింగరేణి షేర్లను అమ్ముకున్నదని అంటూ అసత్యపు ఆరోపణలు చేశారని అన్నారు. గడిచిన తొమ్మిదేళ్లలో టాక్స్ రద్దు చేయకుండా ఎన్నికలు వచ్చాయని, ఇప్పుడు ఇన్‌కంట్యాక్స్ రద్దు చేయిస్తామని కల్లబొల్లి మాటుల చెబుతున్నాడని అన్నారు. సింగరేణి కార్మికులు, ప్రజలు ఆలోచించి, కాంగ్రెస్ పార్టీకి మద్ధతు ఇచ్చి రాజ్‌ఠాకూర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ నెల 11వ తేదీన గోదావరిఖని జవహార్ లాల్ నెహ్రు స్టేడియంలో నిర్వహించనున్న కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభకు టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి హాజర కానున్నారని తెలిపారు. ఈ సభకు అన్ని వర్గాల ప్రజలు, సింగరేణి కార్మికులు భారీగా తరలి వచ్చి విజయవంతం చేయాలని అన్నారు. సమావేశంలో నర్సింహ రెడ్డి, ధర్మపురి, అక్బర్ అలీ, వడ్డెపల్లి దాస్,కొత్త సత్యనారాయణ రెడ్డి, బదావత్ శంకర్ నాయక్, సొప్పదండి దుర్గాప్రసాద్, మారెల్లి రాజిరెడ్డి, అక్రమ్, విక్రమ్ కుమార్, యాదవ్, హరిహర, సదానందం, సంపత్ రెడ్డి, పోచయ్య తదితరులున్నారు.

# బిఆర్ఎస్ యువజన, విద్యార్థి సంఘం పాదయాత్ర

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



రామగుండం బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ గెలుపు కోసం గోదావరిఖని ఎన్టీపీసీ నుంచి కమాన్‌పూర్ ఆదివరహ స్వామి టెంపు వరకు బిఆర్ఎస్ యువజన, విద్యార్థి విభాగాల నాయకులు బుధవారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా యైటింక్లయిన్‌కాలనీ వద్ద బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాదయాత్రకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మేడి సదానందం, దాసరి బాలరాజు, పులి రాకేష్, స్టాలిన్ గౌడ్, కుమార్ నాయక్, సారయ్య నాయక్, కుమార్ యాదవ్, దొమ్మేటి వాసు, శ్రావణ్, అబ్బాస్, చింటూ, సాయికృష్ణ, హరీష్, గుడెల్లి రాంచందర్, దాసరి శ్రీనివాస్, విజయ, సంధ్యారెడ్డి, ప్రశాంత్ తదితరులున్నారు.

# బుధవారం 5 నామినేషన్ల స్వీకరణ

**- రామగుండం రిటర్నింగ్ అధికారి జె.అరుణశ్రీ**

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం అసెంబ్లీ నియోజక వర్గంలో బుధవారం రోజు 5 నామినేషన్లు స్వీకరించినట్లు రామగుండం రిటర్నింగ్ అధికారి జె.అరుణశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం అసెంబ్లీనియోజక వర్గ పరిధిలో న్యూ ఇండియా పార్టీ తరుపున వేముల అశోక్ రెండవ నామినేషన్ సెట్, స్వతంత్ర అభ్యర్థి లింగాల శంకర్, స్వతంత్ర అభ్యర్థి సొమారపు సత్యనారాయణ, ఆల్ ఇండియా పార్వార్డ్ బ్లాక్ పార్టీ తరుపున మంచికట్ల దయాకర్ రెండు నామినేషన్లు దాఖలు చేయగా, మొత్తం 5 నామినేషన్లు స్వీకరించడం జరిగిందని తెలిపారు.

# ఎన్ఎస్‌యుఐ జిల్లా జనరల్ సెక్రటరీగా చేనవేన సాయికుమార్

ముత్తారం, ప్రభాతవార్త.



ఎన్ఎస్‌యుఐ జిల్లా జనరల్ సెక్రటరీగా ముత్తారం మండలం హరిపురం గ్రామానికి చేనవేన సాయికుమార్‌ను నియమిస్తూ బుధ వారం హైదరాబాద్‌లో ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ నియామకపు ఉత్తర్వులను అందజేశారు. విద్యార్థి సమస్యల పరిష్కారంలో ఎన్ఎస్‌యుఐ తరుపున క్రియాశీలకంగా వ్యవహరిస్తు న్నందుకు గాను ఆయనకు పదవీ అప్పగించినట్లు వెంకట్ పేర్కొన్నారు. తన నియామకానికి కృషి చేసినందుకు మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్‌బాబుకు ఈ సందర్భంగా సాయికుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

# బిఆర్ఎస్ విద్యార్థి, యువజన నాయకుల పాదయాత్ర

గోదావరిఖని, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్రానికి కెసిఆర్ హ్యాట్రిక్ సిఎంగా గెలవాలని, అదేవిధంగా రామగుండం ఎమ్మెల్యేగా కోరుకంటి చందర్ మరోసారి గెలవాలని బిఆర్ఎస్ విద్యార్థి, యువజన నాయకులు పాదయాత్ర చేపట్టారు. రామగుండం ఎఫ్‌సిఐ క్రాస్ రోడ్డు నుంచి బయలు దేరిన ఈ పాదయాత్రను రామగుండం నియోజక వర్గ ఎన్నికల ఇన్‌ఛార్జి నారదాసు లక్ష్మణ్ రావు, నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, విజయమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు కోరుకంటి మణిదీప్‌లు ప్రారంభించారు. ఇక్కడి నుంచి బయలు దేరిన పాదయాత్ర కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ఆదివరహ స్వామి టెంపు వరకు చేరింది. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పాదయాత్రలో నాయకులు దొమ్మేటి వాసు, జడ్సన్, ఇరుగురాళ్ల శ్రావణ్, మేకల అబ్బాస్, చింటూ, నిట్టూరి రాజు, పట్ల మధు, గాండ్ల సునీల్, భూషణవేని సంతోష్, బంటి, పులి రాకేష్, కుమార్ నాయక్, దండు పవన్, అనిల్, గఫూర్, సారయ్య నాయక్, మధూకర్ రెడ్డి, హరీష్ రెడ్డి, తోట హరీష్, విష్ణు, సాయి, శ్రీధర్ తదితరులున్నారు.

# కోరం లేక సర్వసభ్య సమావేశం వాయిదా

ఎలిగేడు,ప్రభాతవార్త :



ప్రతి మూడు నెలలకు ఒకసారి మండలంలో ఉన్న సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించేందుకు నిర్వహించే సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా పడింది. ఎంపీపీ తానుపర్తి స్రవంతి,వైస్ ఎంపీపీ బుర్ర వీరస్వామిగౌడ్,కో ఆప్షన్ సభ్యుడు ఎండి ఖలీల్ హాజరైన కోరం లేకపోవడంతో వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. గ్రామాల్లో తమ సమస్యలను పరిష్కరిస్తారని ఓట్లు వేసి గెలిపించిన ప్రజాప్రతినిధులకు సర్వసభ్య సమావేశానికి హాజరై సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చే సమయం లేకపోవడం వారి పనితనానికి నిదర్శనమనే వాదనలు వినబడుతున్నాయి.

# కాంగ్రెస్ గూటికి మాజీ ఎంపీపీ

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండల మాజీ ఎంపీపీ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బాలే మల్లేశ్వరి సమ్మయ్యతో పాటు పందిళ్ళ మాజీ సర్పంచ్ అటికం శంకర్‌గౌడ్,పందిళ్ళ ఉపసర్పంచ్ ఇల్లందుల రమేష్‌గౌడ్‌తో పాటు పలువురు బుధవారము మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. శ్రీధర్‌బాబు వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలకు రూపకల్పన చేసిన కాంగెస్ పార్టీపై నమ్మకముతో రాష్ట్రంలోని నలుమూలల నుండి బిఆర్ఎస్,బిజెపి,పార్టీ ల నాయకులు అధిక సంఖ్యలో పార్టీలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్,మండల పార్టీ అధ్యక్షుడు గాజనవేన సదయ్య, జిల్లా నాయకులు ఎండి మునీర్,పులి ఇంద్రకరణ్‌రెడ్డి,ఎండి సజ్జు,నాయకులు డొంకెన మొగిలి,ఈద సత్యనారాయణరెడ్డి,పనాస మల్లయ్య, బంగారు రమేష్ ఉన్నారు.

# నవంబర్ ll న చలో హైదరబాద్ సభను విజయవంతం చేయాలి

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన కోసం నవంబర్ 11న హైదరాబాదులో మాదిగ మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఖంపెల్లి రాజేశం అన్నారు. బుధవారం ఎలిగేడు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద విశ్వరూప మహాసభ పోస్టర్ను ఆవిష్కరించారు. మహాసభను ప్రధానమంత్రి నరేంద్రమోడ్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని మాదిగ ఉపకులాలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వికలాంగుల జాతీయ అధ్యక్షులు ఎల్ గోపాల్,ఎంఎస్‌పి జిల్లా కన్వీనర్ అంబాల రాజేందర్,న్యాతరి శంకరయ్య, మొలుగూరి సదానందం,కనకం రమేష్,శ్రీనివాస్, బాపయ్య,శంకర్,నారాయణ, రమేష్,పాల్గొన్నారు.



# కొట్లాడి సాధించుకున్న తెలంగాణను దొంగల చేతిలో పెట్టొద్దు

**ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు**

కథలాపూర్, ప్రభాతవార్త



ఎంతో మంది అమరుల త్యాగాలతో 13ఏండ్ల పాటూ కోట్లాడి సాధించుకున్న తెలంగాణను దొంగల చేతిలో పెట్టవద్దని బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మీనరసింహారావు పిలుపునిచ్చారు. గడప గడప గులాబీ జెండా కార్యక్రమంలో బుధవారం కథలాపూర్ మండలంలోని గంబీర్‌పూర్, బొమ్మెన, దూలూర్, దుంపేట్ గ్రామాల్లో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీయం కేసీఆర్ నాయకత్వంలో కోట్లాడి సాధించు కున్న తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకువెళ్తుందని, దేశంలోని ఎక్కడాలేని విధంగా రైతుబందు, బీమా, ఆసరా పెన్షన్లు, కళ్యాణలక్ష్మీ, షాదీము బాకర్ వంటి సంక్షేమ పథకాలను అందిస్తూ అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్న ఏకైక రాష్ట్ర తెలంగాణ అన్నారు. అనంతరం మండలంలోని గంబీర్‌పూర్‌కు కాంగ్రెస్ పార్టీ నాయకులు, దుంపేట్‌కు చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి లక్ష్మీనరసింహారావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం భూమయ్య, ఎంపీపీ జవ్వాజి రేవతిగణేష్, మార్కెట్ కమిటీ చైర్మెన్ గుండారపు సౌజన్య, నాయకులు ఎండి.రఫీ, గడీల గంగాప్రసాద్, గంగాధర్, మోహన్‌రెడ్డి, లక్ష్మీగంగారెడ్డి, దేవేందర్, సిందూజ రాజశేఖర్, లావణ్యతిరుపతి, బాలు, మహిపాల రెడ్డి, గంగాధర్, రాజ్‌కుమార్, హరీష్‌రెడ్డి, రమేష్ లతో పాటూ పలు గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు

# సాదాసీదాగా కొనసాగిన నామినేషన్ల పర్వం

**బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్, టీఆర్ఎస్ అభ్యర్థుల నామినేషన్ దాఖలు**

కోరుట్ల, ప్రభాతవార్త









పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో బుధవారం నామినేషన్‌ల పర్వం సాదాసీదాగా సాగింది. ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులు ఎలాంటి హంగు ఆర్భాటం లేకుండా నామినేషన్ దాఖలు చేసి వెళ్లారు. ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజేశ్వర్ మాట్లాడుతూ ఈ నెల 3న 2నామినేషన్‌లు, 4న ఒకటి, 6, 7వ తేదిలో 2రెండు నామినేషన్ దాఖలు కాగా, 8వ తేదిన 10నామినేషన్ దాఖలు అయినట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నుండి కల్వకుంట్ల సంజయ్‌కుమారు 4సెట్లు, బీజేపీ నుండి ధర్మపురి అరవింద్ 1, కాంగ్రెస్ పార్టీ నుండి నర్సింగరావు 1, బీఆర్ఎస్ నుండి ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు 1, మనటీఆర్ఎస్ నుండి పోతు అశోక్ 2, ప్రజాసేన పార్టీ నుండి పోతు హన్మండు 1, కొండ చంద్రమాణిక్యం స్వతంత్ర అభ్యర్థిగా 1 నామినేషన్‌తో బుధవారం మొత్తం 10 నామినేషన్ దాఖలు అయినట్లు వివరించారు. నామినేషన్‌కు ఇంకా రెండురోజుల గడువు మాత్రమే ఉందని వివరించారు.

# పురిటి గడ్డపై కొనసాగుతున్న కారు జోరు

సైదాపూర్, ప్రభాత వార్త:



సైదాపూర్ మండలంలోని ఎలబోతారం గ్రామంలో బుధవారం గ్రామశాఖ అధ్యక్షుడు కోయడ రాజేందర్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా డోర్ టు డోర్ ప్ర చారం నిర్వహించారు. ప్రచారంలో సైదాపూర్ ఎంపిపి సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ శిరీష ముకుంద రెడ్డి మాట్లాడుతూ.... ఏ రాష్ట్రంలో లేనంతగా మన రాష్ట్రంలో మన బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, అభివృద్ధి పథకాలు సిఎం కేసీఆర్ అమలు చేశారని కొనియాడారు. ఇంకా మన రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు సాగాలంటే మళ్ళీ బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించి కేసీఆర్ ను మూడవసారి సిఎం ని చేసి హుస్నాబాద్ నియోజకవర్గంలో మళ్ళీ వొడితల సతీష్ కుమార్ ను ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మన రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలనే భావనతో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల బిఆర్ఎస్ మేనిఫెస్టో లో ఉన్నటువంటి కేసీఆర్ భీమా ఇంటింటికి ధీమా, అన్నపూర్ణ పథకం, ఆసరా పెన్షన్, రైతు బంధు, మహిళా సమైక్యల సొంత భవనాలు, అనాధులకు బాసట, జర్నలిస్టులకు వైద్య భీమా, కేసీఆర్ ఆరోగ్య రక్ష, సౌభాగ్య లక్ష్మి, గ్యాస్ సిలిండర్ 400, అగ్రవర్ణ పేదలకు గురుకులాలు, మైనార్టీ సంక్షేమం, సిపిఎస్ ఉద్యోగులకు ఓపిఎస్ వర్తింపు, అసైన్డ్ భూములపై ఆంక్షలు ఎత్తివేత లాంటి పథకాలు ప్రజలను ఎంతగానో ఆకర్షిస్తున్నాయని అన్నారు. ప్రచారంలో బిఆర్ఎస్ మహిళా నాయకురాలు రావుల కవిత, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పోడేటి ఎల్లయ్య, కొండపర్తి సమ్మయ్య, అందాసి రాజయ్య, నమిండ్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల విశ్వరూప మహాసభ కరపత్రాల ఆవిష్కరణ

కోరుట్ల, ప్రభాతవార్త

నవంబర్ 11న హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో జరిగే మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని, మహాసభ కార్యక్రమ కరపత్రాలను స్థానిక డాక్టర్ బాబు జగ్జీవన్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ కోరుట్ల ఇంచార్జీ బంగారు ప్రమోద్, మండల ఇంచార్జి కుంటాల శ్రీనివాస్, ఎంఎస్పీ జిల్లా జిల్లా కన్వీనర్ దుమాల గంగారాం, మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెట్‌పల్లి లక్ష్మణ్, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ సురుగు శ్రీనివాస్‌లు మాట్లాడుతూ ఎసీ ్సలలో ఉండే 59, మాదిగ, ఉపకులాలకు విద్య, ఉద్యోగం, సంక్షేమ, రాజకీయ రంగాల్లో జనాభా దామాషా ప్రకారం సమాన వాటా పంపిణీ జరుగాలంటే ఎస్సీ వర్గీకరణతోనే సమాన న్యాయం జరుగుతుందన్నారు. ఈ సభకు పెద సంఖ్యలో ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోనగిరి కిషన్, దయ్యాల హన్మంతు, లింగంపల్లి నరేష్, మహేష్, వినోద్, రాజమౌళి, మనోజ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు అంజన్న హుండీ ఆదాయం రూ. 40.8 లక్షలు

మల్యాల, ప్రభాత వార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి హుండీ ఆదాయాన్ని బుధవారం లెక్కించారు. ఈ సందర్భంగా 33 రోజులకు గాను ఆలయానికి వచ్చిన భక్తులు ఆలయంలో గల 10 హుండీలలో వేసిన కానుకలలో నగదు రూ. 40 లక్షల 8527 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. కాగా మిశ్రమ బంగారం 27 గ్రాములు, మిశ్రమ వెండి రెండు కిలోలు, 17 విదేశీ కరెన్సీలను భక్తులు కానుకలుగా సమర్పించుకున్నారు. కరీంనగర్ ఎండోమెంట్ సహ కమి షనర్ కార్యాలయంకు చెందిన సుజాత, ప్రవీణ్ లతో పాటు కొండగట్టు ఆలయ ఈవో వెంకటేష్, సహాయ ఈవో శ్రీనివాస్, సూపరిండెంట్‌లు శ్రీనివాస్ శర్మ, సునీల్, మల్యాల ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## స్వచ్ఛ దివాళి..శుభ్ దివాళి

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛ దివాళి.. శుభ్ దివాళి.. కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి సమాఖ్యలోని సభ్యులు తయారు చేసిన మటి పాత్రలతో స్టాల్ ఏర్పాటు చేశారు. ఈ స్టాల్‌ను కమీషనర్ రాజేశ్వర్ సందర్శించి మాట్లాడుతూ దీపావళి రోజు ప్రకృతికి హాని కలగకుండా ఉండే విధంగా మట్టిపాత్రలోనే దీపాలు వెలుగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 143, 144బూత్‌లలో ప్రచారం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్థానిక బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు శక్తి కేంద్ర ఇంచార్జ్ ఆధ్వర్యంలో 143, 144బూత్‌లలో కోరుట్ల నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి డైనమిక్ లీడర్ ధర్మపురి అరవింద్ గెలుపు కొరకు శ్రీసంకల్ప విఘ్నేశ్వర ఆలయంలో అర్చకులు ఫణీంద్ర శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షురాలు సుధవేణి కీర్తన, గడ్డం శేఖర్, శీలం వేణుగోపాల్, చిరుమల్ల ధనుంజయ్, కలాల సాయిచందు, పద్మారాణి, పెండెం గణేష్, రాజమురళి, గాయత్రి, ప్రియాంక, స్వప్న, సాయిచందు, వెంకటేష్, అక్మాల్, నరేష్, నవీన్, ప్రకాష్, రంజిత్‌రావు, గంగాధర్, విఘ్నేష్, శివ, వెంకటేష్, అమ్ము, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాన్ని ఆదుకున్న తెలంగాణ యువ చైతన్య ఫౌండేషన్

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన తాళ్ళ సుధాకర్ అనే వ్యక్తి తీవ్ర అనారోగ్యం పాలై మతిస్థిమితం కోల్పోయి కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో సతమవుతుండగా తెలంగాణ చైతన్య ఫౌండేషన్ సభ్యులు స్పందించారు. బుధవారం ఈ మేరకు సుధాకర్ వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 21 వేలు ఆర్థిక సహాయంతో పాటు కుటుంబ నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు బొజ్జ నర్సయ్య, గుర్రం శ్రీధర్, కరవజ నర్సయ్య, హరినాథ్, గంగాధర్, నర్సయ్య, సత్యం, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## గంగారం తండాలో ప్రచారం చేసిన బిజెపి నాయకులు

**కొడిమ్యాల,ప్రభాతవార్త :**

కొడిమ్యాల మండలం సూర్యపేట,గంగారరం తండా గ్రామాల్లో బుధవారం బిజెపి నాయకులతో కలిసి భారతీయ జనతా పార్టీ చొప్పదండి నియోజకవర్గ బిజెపి పార్టీ ఎన్నికల ఇంచార్జీ నియమించిన మహారాష్ట్ర ముకేడ్ నియోజకవర్గం ఎమ్మెల్యే తుషార్ రాథోడ్,సూరంపేట గంగారాం తండాలో చొప్పదండి నియోజకవర్గ బిజెపి అభ్యర్థి బొడిగె శోభకి మద్దతుగా ఎన్నికల ప్రచారంలో భాగంగా గిరిజన తెగకు చెందిన లంబాడి మహిళలని,గ్రామప్రజలను కలిసి బిజెపికి ఓటు వేయాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా తెలంగాణలో అవినీతి ప్రభుత్వం నడుస్తుందని ప్రస్తుత ఎమ్మెల్యే తాను ఇంద్రభవనం లాంటి ఇల్లు నిర్మించుకున్నదే తప్ప మన తండా ప్రజలకు ఒక్క ఇల్లు కూడా నిర్మించలేకపోయాడని ఆవేదన వ్యక్తం చేశారు.సూరంపేట్ చెరువు తెగినప్పుడు బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు రేకులపల్లి రవీంధర్‌రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ పెరిక శ్రావణ్‌కుమార్,పార్టీ



నాయకులు శ్రీనివాస్‌రెడ్డి,బొక్కెన అరుణ్,బుచ్చిరాములు,నాంపెల్లి రాజేశం, ఎస్‌టి మోర్చా నాయకులు తిరుపతి నాయక్, సాయిబాబా, నాగరాజు, తిరుపతిగౌడ్, సురేష్,పులి శేఖర్,చొక్కాల నరేష్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ఎస్.కుమార్ నామినేషన్



**ఎండపల్లి,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలో భారతీయ జనతా పార్టీ ఎండపల్లి మండల అధ్యక్షుడు రావు హనుమంత రావు ఆధ్వర్యంలో పలు గ్రామాల నుండి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ధర్మపురి నియోజకవర్గ అభ్యర్థి,ధర్మపురి నియోజకవర్గ అభ్యర్థి ఎస్ కుమార్ నామినేషన్ వేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి పలు గ్రామాల నుండి అనగా కొత్తపేట,కొండాపూర్,గ్రామాల నుండి కార్యకర్తలు,రావు హనుమంతరావు కొత్తపేట్ సర్పంచ్ కొమ్ము రాంబాబు,తిరుమల ప్రమోద్,గోపినేని గంగాసలం కుషనపల్లి నరేష్,కోడిపుంజుల అంజి,పున్నమి నరేష్,వేలకుండం రెడ్డి రాజేంధర్,రవి,అమర్,హోండా దివాకర్,మండల ప్రజలు పాల్గొన్నారు.

## చిగురుమామిడి మండలంలో కాంగ్రెస్ పార్టీకి రోజు రోజుకు పెరుగుతున్న ఆదరణ

**చిగురుమామిడి, ప్రభాతవార్త**

చిగురుమామిడి మండలంలో ప్రస్తుత ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి విపరీతంగా ఆదరణ పెరుగుతున్నది. ఇప్పటికే వందల సంఖ్యలో వలసల పర్వంతో బాటు అభిమానంతో పెద్ద ఎత్తున పార్టీ జాయినింగ్ కార్యక్రమాల నిర్వహణ చూస్తేనే తెలుస్తుంది. ఎన్నికల ప్రచార యాత్రలో భాగంగా వివిధ గ్రామాల్లో హాజరవుతున్న జనాన్ని చూస్తే ఇతరులు సైతం బేజారు అవుతున్నారు. అనుకోకుండా కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణ చూస్తున్న పార్టీ నాయకులు సైతం ఖంగు తింటున్నారు. ఇంతలా ఆదరణకు కారణాలు ఏమై ఉంటాయని ఇతరులు తలలు పట్టుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ మాజీలు సైతం చేరికల కోసం క్యూ కడుతున్నారు. తాజా ప్రజాప్రతినిధులు కూడా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవటానికి సిద్ధం అవుతున్నారు. ఇక చిన్న ముల్కనూర్‌లో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన ఆరు గ్యారంటీలు తెలిపే పెద్ద హోర్డింగ్ పలువురిని ఆకర్షిస్తుంది. ప్రధాన రహదారి పక్కన ఉన్న ఈ హోర్డింగ్ చూపరులను సైతం ఆకట్టుకుంటుంది. గెలుపు ఎవరిని వరిస్తుందో తెలియదు గానీ కాంగ్రెస్ పార్టీకి మాత్రం పెరుగుతన్న ఆదరణ రోజు రోజుకు ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఎన్నడు లేనిది కాంగ్రెస్ పార్టీపై జనాలు చూపిస్తున్న ఆదరణ చూస్తే ఎవరికైనా మతి పోవాల్సిందే అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. బుధవారం రోజున కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పొన్నం ప్రభాకర్ నామినేషన్ వేసినట్లు తెలిసింది.



## ఘనంగా విజ్జన్న జన్మదిన వేడుకలు



**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండల కేంద్రంలోని మండల పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయ రమణ రావు జన్మదినం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓదెల మండల కేంద్రంలో బాణసంచా కాల్చి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే మడక గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గోశిక రాజేశం ఆధ్వర్యంలో విజయ రమణ రావు జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా మహిళలకు ఉచితంగా బియ్యాన్ని అందజేశారు. ఓదెలతో పాటు పలు గ్రామాలలో వాడవాడలా విజ్జన్న బర్త్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి మాట్లాడుతూ.... రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం, అదే విధంగా ప్రజల అండదండతో పెద్దపల్లి ఎమ్మెల్యేగా చింతకుంట విజయ రమణ రావు భారీ మెజార్టీతో గెలిపిస్తానని ఓదెల మండల ప్రజల ఆశీర్వాదంతో మండలంలో 10వేల మెజార్టీ వస్తుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు గోపతి సదానందం, బోడకుంటి రాజన్న, బోడకుంటి శంకర్ రెడ్డి, రజనీకాంత్ చింతం కుమారస్వామి, నాగపురి రవి, తీర్థాల రాజారావు, గడిగొప్పుల సంతోష్, తీర్థాల వీరయ్య, రాపల్లి రాజయ్య, మినుగు సంతోష్, పిట్టల నర్సింగం, ఎండి. సర్వర్, గోర్ల శ్రీనివాస్, మార్క సతీష్, పెండం లక్ష్మణ్, రాచర్ల ఓదెలు, రాచర్ల ప్రభాకర్, ఎండి. అజ్జు, రాచర్ల రాకేష్, ఆకునూరి కుమార్, మడకలో జిల్లా అధికార ప్రతినిధి గోషిక రాజేశం, కుమార్, సదయ్య, హరికృష్ణ, స్వామి, సన్ని, రాయమల్లు, శ్రీనివాస్, నర్సయ్య, రమేష్, శంకరయ్య, ఓదెలలో గీకూరు కోమల, పిట్టల తిరుమల, రాపల్లి సునంద, కూన శోభ, మంద లక్ష్మి, కూన లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి విజయరమణారావుల జన్మదిన వేడుకలు

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**

టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే విజయరమణారావుల జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలన్నారు. వచ్చే ఎన్నికలలో విజయరమణారావు పెద్దపల్లి ఎమ్మెల్యేగా గెలిచే విధంగా నాయకులు,కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఆయా గ్రామాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.






## ఎమ్మార్పిఎస్ ధర్మపురి ఇంచార్జీగా చిర్ర లక్ష్మణ్ మాదిగ

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**



ఎమ్మార్పిఎస్ ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జీగా చిర్ర లక్ష్మణ్ మాదిగను నియమిస్తూ ఎమ్మార్పిఎస్ జిల్లా కన్వీనర్ సురుగు శ్రీనివాస్ మాదిగ ఉత్తర్వులు జారీ చేశారు.బుధవారం విడుదల చేసిన ప్రకటనలో యశంత్‌రావుపేటకు చెందిన లక్ష్మణ్ ఎమ్మార్పిఎస్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారని గుర్తించి ఈ నియామకానికి చేపట్టినట్లు సురుగు శ్రీనివాస్ పేర్కొన్నారు.అనంతరం లక్ష్మణ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జీగా నియామకానికి కృషి చేసిన మందకృష్ణ మాదిగ,ఎంఎస్పీ జిల్లా కన్వీనర్ దూమాల గంగారాం,జిల్లా కో కన్వీనర్ బెజ్జంకి,ఎంఎస్పీ ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జీ అరికిళ్ల సతీష్‌లకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## నామినేషన్ దాఖలు చేసిన ఆరుగురు అభ్యర్థులు



**ధర్మపురి,ప్రభాతవార్త :**

త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ధర్మపురి నియోజకవర్గంలో పోటీ చేసేందుకు బుధవారం 6 అభ్యర్థులు తమ నామినేషన్లు దాఖలు చేశారు.బిజెపి పార్టీ అభ్యర్థి ఎస్.కుమార్,బిఎస్పీ పార్టీ అభ్యర్థి నక్క విజయ్‌కుమార్,మహిళా ఎంపవర్‌మెంట్ పార్టీ అభ్యర్థి జాడి ప్రేమ్‌సాగర్,ఘన సురక్ష పార్టీ అభ్యర్థి మోతె నరేష్,స్వతంత్ర్య అభ్యర్థులుగా కుంటాల నర్సయ్య,మేకల అక్షయ్‌కుమార్‌లు తమ నామినేషన్లు పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందించారు.అలాగే కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తరపున మరోసారి తమ పార్టీ నాయకులు నామినేషన్‌ను దాఖలు చేశారు.

## గుడుంబా తయారీ బెల్లాన్ని పట్టుకున్న ఎక్సైజ్ అధికారులు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి,పి.శ్రీధర్ ఆదేశానుసారం జగిత్యాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని రాయికల్ మండలంలోని భూపతిపూర్ న రోడ్డు వద్ద జగిత్యాల ఎక్సైజ్ సిఐయస్ ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించగా రాయికల్ నుండి ఒడ్డెలింగాపూర్ వైపు వెళ్తున్న మంత్యానాయక్ తండాకు చెందిన ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనాలపై ప్రభుత్వ నిషేధిత నాటుసారా తయారికీ వాడే బెల్లాన్ని రవాణా చేస్తూ పట్టుబడ్డారు.వీరి దగ్గరి నుండి 80 కిలోల బెల్లంతో పాటు ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు.అదే క్రమంలో కొత్తపేట ఒడ్డెరకాలనికి చెందిన సూర రాజనర్సయ్య అనే మరొక వ్యక్తి ద్విచక్ర వాహనంపై మద్యాన్ని రవాణా చేస్తుండగా పట్టుకున్నారు.ఇతని దగ్గర నుండి 11.04 లీటర్‌ల మద్యంతో పాటు వాహనాన్ని సీజ్ చేశారు.తదుపరి రాయికల్ మండలంలోని మంత్యానాయక్ తండా శివారులని అటవీ ప్రాంతంలో 200 లీటర్ల బెల్లం పానకం,ఉప్పుమడుగు గ్రామ శివారులో 1000 లీటర్ల బెల్లం పానకంను ధ్వంసం చేశారు.ఈ తనిఖీల్లో జగిత్యాల ఎక్సైజ్ యస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ నామినేషన్ మహోత్సవం

## మాజీ శాసనసభ్యులు ప్రవీణ్ రెడ్డి, చాడ వెంకట్ రెడ్డిలతో కలిసి నామినేషన్ వేసిన పొన్నం ప్రభాకర్




**సైదాపూర్, ప్రభాత వార్త:**
హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ నామినేషన్ ఘట్టం అట్టహాసంగా జరిగింది. మొదటగా పొన్నం దంపతులు పొట్లపల్లి శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో, హుస్నాబాద్ రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హుస్నాబాద్ లోని అనభేరి విగ్రహం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని ఆర్డివో కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ సెంటర్ లో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు అందజేశారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి, చాడ వెంకట్ రెడ్డిలు ఉన్నారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ.... ఈ నియోజకవర్గంలో అసమర్థత ఎమ్మెల్యే ఉన్నారని, పదేళ్ళ టిఆర్ఎస్ అరాచకపు పాలనతో విసిగిపోయిన తెలంగాణ ప్రజలు ప్రభుత్వాన్ని మార్చాలని అనుకుంటున్నారని, కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే హుస్నాబాద్ నియోజకవర్గంలో నెలకొని ఉన్న సమస్యలపై పోరడటానికి తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం గత పాలకులైన దేశని చిన మల్లయ్య, చాడ వెంకట రెడ్డి, ప్రవీణ్ రెడ్డిల హయంలోనే అభివృద్ధి జరిగిందని, ఈ పదేళ్ళ టిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యమని అన్నారు. సైదాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంత సుధాకర్ ఆధ్వర్యంలో సైదాపూర్ మండలంలోని 26నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు దాదాపుగా 3000 మంది బుధవారం జరిగిన హుస్నాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారని సైదాపూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొంత సుధాకర్ అన్నారు.

# మెట్‌పల్లి వార్త



## ఆటో ట్రాలీ మోటార్ సైకిల్ ఢీ

### వ్యక్తికి గాయాలు



**శంకరపట్నం, ప్రభాత వార్త:**
శంకరపట్నం మండల పరిధిలోని కేశవపట్నం గ్రామ శివారులో బుధవారం ట్రాలీ ఆటో మోటార్ సైకిల్ ను ఢీకొట్టిన ఘటన చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే తిమ్మాపూర్ మండలం మొగిళిపాలెం గ్రామానికి చెందిన నక్క మొండయ్య (65) ను కరీంపేట నుంచి కేశవపట్నం సైకిల్ పై వస్తుండగా ఆటో ట్రాలీ ఢీకొట్టడంతో కాలుకు, తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే రోడ్డుపై పడిపోయాడు. స్థానికులు చూసి 108కి సమాచారం అందిచడంతో వెంటనే సిబ్బంది ఈఎంటి సతీష్ రెడ్డి, పైలెట్ గోపికృష్ణ లు ఘటన స్థలానికి చేరుకుని ప్రథమ చికిత్స అందిస్తూ కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలకు జిరాక్స్ మిషన్ అందజేత

### ఎన్నారై దాతృత్వం



**మల్లాపూర్ - ప్రభాతవార్త :**
మల్లాపూర్ మండలంలోని సాతారాం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు రూ.20వేలు విలువ జేసే జిరాక్స్ మిషన్‌ను ఎన్నారై గంద్ర విద్యాధర్‌రావు బుధవారం ప్రధానోపాధ్యాయులకు అందజేయగా ప్రధానోపాధ్యాయులు ప్రారంభించారు. ఈ మేరకు హెచ్ఎం మాట్లాడుతూ నిత్యదాత నిరంతర విద్య ప్రదాత గంద్ర విద్యాధర్‌రావు ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారాని ముఖ్యంగా పాఠశాలకు ప్రత్యేక సేవలందించారాని కొనియదారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైరెమన్ మైదం రాజారెడ్డి, వైస్‌చైర్మెన్ రెడ్డి, జంబుక రమేష్, విడిసి సభ్యులు, ఉపాద్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో పెరుగుతున్న చేరికలు

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**
భారతీయ జనతా పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మపురి అర్వింద్ సమక్షంలో బుధవారం మల్లాపూర్ మాజీ జడ్పిటిసి నానం రాజరెడ్డి, కరీంనగర్ జిల్లా రైతు శ్రేయస్సు కమిటి కార్యవర్గ సభ్యులు కోరుట్ల రాములు, మాజీ ఎంపిపి తేలు లక్ష్మి ముత్తన్నలు బిజెపి పార్టీలో చేరగా వారికి అర్వింద్ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈమేరకు అర్వింద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అకర్షితులై పలువురు ఇతర పార్టీల నుండి బిజెపిలో చేరుతున్నారాని అలాగే కోరుట్ల నియోజకవర్గంను అభివృద్ధి పథంలో చూడాలని కోరుతున్నట్లు తెలిపారు. కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని బిఆర్ఎస్ పాలనలో అంతా అవినీతే తప్ప అభివృద్ధి కనబడటం లేదని అభివృద్ధి ఒక్క బిజెపితో సాధ్యమని ఇది నమ్మే పలువురు బిజెపిలో చేరుతున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో వందకు వంద శాతం గెలిచేది బిజెపి ప్రభుత్వమేనని ప్రజలు బిజెపి వైపు మొగ్గ చూపుతున్నారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పాలనలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి

### అభివృద్ధిలో కోరుట్ల నియోజకవర్గం ముందంజ

### ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సతీమణి సరోజన



**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**
బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు జరిగాయని, కోరుట్ల ఎమ్మెల్యేగా కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు నియోజకవర్గ అభివృద్ధికి ఎళ్ళవేళలా కృషి చేసి ముందంజలో ఉంచారాని మరోమారు బిఆర్ఎస్‌కు ఓటు వేసి కోరుట్ల ఎమ్మెల్యేగా తనయుడు డా.కల్వకుంట్ల సంజయ్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే సతీమణి కల్వకుంట్ల సరోజన ఎన్నికల ప్రచారంలో తెలిపారు. బుధవారం పట్టణంలోని 18వ వార్డులో తనయుడు, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్‌కు ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే సతీమణి సరోజన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు మాదిరిగానే తనయుడు కోరుట్ల నియోజకవర్గంను మరింత అభివృద్ధి చేస్తారాని బిఆర్ఎస్‌కు ఓటు వేసి సంజయ్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ, కౌన్సిలర్లు ఎనుగందుల వనజ, భీమనాతి భవాని, లంక గంగాధర్, కిషోర్, ప్రభాకర్, శ్రీనివాస్, జరుపుల భారతి, జావిద్, సారధి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిల ప్రత్యేక పూజలు

**మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :**
కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, ఆయన తనయుడు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌లు బుధవారం పట్టణంలోని అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. బుధవారం కోరుట్ల నియోజవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా డా.కల్వకుంట్ల సంజయ్ నామినేషన్ వేయనున్న తరుణంలో నామినేషన్ పత్రాలకు ప్రత్యేక పూజలను నిర్వహించి ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్‌లు తమ మొక్కులు చెల్లించుకున్నారు. వారి వెంట బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పిసిసి అధ్యక్షుని జన్మదిన వేడుకలు



**శంకరపట్నం, ప్రభాత వార్త:**
శంకరపట్నం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపగోని బసవయ్య ఆధ్వర్యంలో పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, వివిధ గ్రామాల అధ్యక్షులు అనుబంధ సంఘాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థి నామినేషన్ కు తరలివెళ్ళిన నాయకులు

**శంకరపట్నం, ప్రభాత వార్త:**
శంకరపట్నం మండలంలోని పలు గ్రామాల నుండి బిజెపి శ్రేణులు బుధవారం బిజెపి అభ్యర్థి ఆరెపల్లి మోహన్ నామినేషన్ సందర్భంగా మండల కేంద్రం నుండి భారీగా కార్యకర్తలు, నాయకులు బైక్ ర్యాలీతో వెళ్ళారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, ఎంపిటిసి ఏనుగుల అనిల్, ఉపాధ్యక్షులు సుధగోని శ్రీనివాస్ గౌడ్, దండు కొమురయ్య, నరేందర్, అలివేలు, సమ్మిరెడ్డి, రాజిరెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## 26వ వార్డులో గడపగడపకు బిజెపి

**మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :**

గడపగడపకు బిజెపి కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 26వ వార్డులో కోరుట్ల నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మపురి అర్వింద్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ బూత్ నంబర్ 216, 217లలో బిజెపి శ్రేణులు బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈమేరకు వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో సంక్షేమ పథకాలు అర్హులకు అందలేదని అత్యదిక శాతం అనర్హులకే అందజేశారాని బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం కాదని పైసా ప్రభుత్వం అని తెలిపారు. ప్రధాని మోడీ పాలనలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ప్రపంచ దేశాలు ఇప్పుడు భారతదేశంను అనుసరిస్తున్నాయని అలాగే తెలంగాణ రాష్ట్రంను కూడా అబివృద్ధి పథంలో నడిపించేంది బిజెపి ప్రభుత్వమేనని ఇట్టి విషయాన్ని ప్రజలు గుర్తించి బిజెపి అభ్యర్థి అర్వింద్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్, బిజెవైఎం రాష్ట్ర నాయకుడు దొనికెల నవీన్, నాయకులు సుంకెటి విజయ్, రమేష్‌యాదవ్, బొడ్ల గౌతమ్, అనిల్, శ్రీనాథ్, మహేష్, త్రిలోక్, అనిల్, సాయికిరన్, తదితరులు పాల్గొన్నారు.

**మెట్‌పల్లి మండలంలో...**

మండలంలోని కొండ్రికర్ల గ్రామంలో బిజెపి శ్రేణులు కోరుట్ల నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మపురి అర్వింద్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంప్రవేశపెట్టిన అభివృద్ధి పథకాలను గ్రామస్థులకు వివరించి అవగాహన కల్పించారు. గ్రామపంచాయితీకి వచ్చే నిధులతో పాటు రేషన్ బియ్యం లాంటివి ప్రజలకు కేంద్ర ప్రభుత్వమే సరఫరా చేస్తుందని, ఆయుస్మాన్ భారత్ ఆరోగ్య భీమా పథకం ద్వారా వైద్యం అందిస్తుందని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ద్వారా ఉపాధి హామీ కూలీలకు పని కల్పిస్తుంది అంటూ ప్రచారంలో కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి పథకాలను వివరించారు. ప్రతి ఒక్కరు దేశం మాదిరి రాష్ట్రం, నియోజకవర్గం కూడా అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే బిజెపి అభ్యర్థి అర్వింద్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆకుల శ్రీనివాస్, పుల్ల తిరుపతిగౌడ్, గంట రాజేశ్వర్, సంకు రాకేష్, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా టిపిసిసి రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి,టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణారావు జన్మదిన వేడుకలు




జూలపల్లి,ప్రభాతవార్త : జూలపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొజ్జ శ్రీనివాస్ ఆధ్వర్యంలో టిపిసిసి రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి,పెద్దపల్లి ముద్దుబిడ్డ టిపిసిసి ఉపాధ్యక్షులు పెద్దపల్లి నియోజకవర్గ అభ్యర్థి చింతకుంట విజయరమణారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గందు సంజీవ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో లోక జలపతి రెడ్డి,పొట్యాల శంకరయ్య, మైనార్టీ మండల అధ్యక్షులు ఎండి పకీర్ మహ్మద్,కాంగ్రెస్ పార్టీ రైతు సమన్వయ సంఘం మండల అధ్యక్షుడు సిరికొండ కొమురయ్య,మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మానుమండ్ల శ్రీనివాస్,పెసరు స్వామి,చిదురి శ్రీనివాస్,దాడి కుమార్, నిరువట్ల రమేష్,పొట్యాల బీరయ్య, కోమటిరెడ్డి,తిరుపతిరెడ్డి,చొప్పరి లచ్చయ్య, బత్తిని హరికృష్ణ,గాగిరెడ్డి,దేవేందర్‌రెడ్డి,అమరగాని సాయి, దీకొండ రమేష్,చిదురి శేఖర్,కొత్తూరు మహేష్,తదితరులు ఘనంగా జన్మదిన వేడుకలు జరిపినారు.

## గ్రామాల్లో పోలీసుల కవాతు

**చందుర్తి, ప్రభాతవార్త.**

సాధారణ ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి ఫ్లాగ్ మార్చ్ (పోలీసు కవాతు) నిర్వహిస్తున్నట్లుగా చందుర్తి ఎస్ఐ కిరణ్ కుమార్ అన్నారు. సాధారణ ఎన్నికల దృష్ట్యా రాష్ట్రానికి వచ్చిన కేంద్ర సాయుధ బలగాలతో చందుర్తి మండలంలోని రామన్నపేట, తిమ్మాపూర్, ఆశిరెడ్డిపల్లి గ్రామాల లో బుధవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లా డుతూ ఓటు హక్కును ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా పోలీసు శాఖ కృషి చేస్తుందని అందుకు ప్రజలు సహకరించాలని కోరారు. మండలంలోని సమస్యాత్మక ప్రాంతాలతోపాటు అన్ని గ్రామాలలో దశల వారీగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహి స్తామని అన్నారు. ఎన్నికల కోడ్ దృష్ట్యా ప్రజలు నియమ, నిబంధనలు ఖచ్చితంగా పాటిస్తూ పోలీసు వారికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ సిరిసిల్ల అశోక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చింతకుంట జన్మదిన వేడుకలు



ఎలిగేడు,ప్రభాతవార్త : తెలంగాణ టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి టిపిసిసి ఉపాధ్యక్షుడు పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థి చింతకుంట విజయ రమణారావుల జన్మదినం సందర్భంగా బుధవారం ఎలిగేడు మండల కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి సీట్లను పంపిణీ చేశారు. అనంతరం గడపగడపకు కాంగ్రెస్ పార్టీ అనే నినాదంతో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించి హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి,సర్పంచ్‌లు సింధుజ, వెంటేశ్వరరావు,గొల్లె కావేరి భూమేష్, సింగిరెడ్డి, ఎల్లవ్వ, రాజేశ్వర్‌రెడ్డి, ఎలిగేడు ఉపసర్పంచ్ కె.వెంకటేశ్వర్‌రావు,మాజీ సింగిల్ విండో చైర్మన్ నరహరి సుధాకర్‌రెడ్డి, రామచందర్‌రెడ్డి,బూర్ల సత్యం,మాజీ సర్పంచులు గౌడ్, కొండ తిరుపతి, మామిడాల రమేష్,రంగు శ్రీనివాస్, మనోహర్‌రావు,ఏలేటి వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ బూర్త సత్యనారాయణ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## డిసెంబర్ నెలాఖరుకల్లా పాఠశాలల మరమ్మతు పనులు పూర్తి చేయాలి

**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 8 - ప్రభాతవార్త:**

మన ఊరు మన బడి కార్యక్రమంలో చేపట్టిన పాఠశాలల మరమ్మతు పనులను డిసెంబర్ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాం ఆల ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడీవోసీ మినీ సమావేశ మందిరంలో అధికారులతో పనుల ప్రగతిపై సమీక్షించారు. ప్రతీ పాఠశాలను తానే తనిఖీ చేస్తానని, పనుల్లో నాణ్యతలేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే పాఠశాలలు పచ్చని చెట్లు, లాన్‌తో ఆహ్లాదకరంగా ఉండాలని అన్నారు. మండలాల వారీగా పనుల పురోగతిని సమీక్షించిన కలెక్టర్ పనులు నత్తనడకన జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో వెంకటేశ్వర చారీ, ఇంజనీరింగ్ అధికారులు, ఎంఈవోలు పాల్గొన్నారు.

## వెంకట నర్సింహాచారికి గౌరవ డాక్టరేట్

**ఖమ్మం విద్యావిభాగం,నవంబర్ 8, ప్రభాతవార్త ః**

సరస్వతి పుత్రునికి ఫలితం దక్కింది. చదువులోనే కాదు... తను నమ్ముకున్న సి ద్ధాంతంలోనూ అ వార్డులు రివార్డులు పరుగెత్తుకుంటూ వ స్తున్నాయి. నగరానికి చెందిన రిటైర్డ్ హెడ్మాస్టర్, జ్యోతిష్య బ్రహ్మ చిట్టోజు వెంకట నర్సి ంహాచారికి జ్యోతిష్యంలో గౌరవ డాక్టరేట్ లభించింది. ఢిల్లీ ఫరీదాబాద్‌లోని మ్యాజిక్ అండ్ ఆర్ట్ యూనివర్సి టీ వారు వెంకట నర్సి ంహాచారికి గౌరవ డాక్టరేట్‌ను ప్రధానం చేశారు. గత 20సంవత్సరాలుగా జ్యోతిష్యంలో వాస్తులో విశేష సేవలు అందించినందుకు గాను ఈ డాక్టరేట్‌ను అందించారు. ముదిగొండ మండలం వల్లబి గ్రామం లో జన్మించిన చిట్టోజు వెంకటనర్సి ంహా చారి హిందీ ఉపాధ్యాయుడిగా, హెడ్మాస్టర్‌గా పనిచేసి పదవీ విరమణ చేసి పలు పురస్కారాలు అందుకున్నారు. తమ పాఠశాల చైర్మన్ వెంకట నర్సి ంహాచారికి గౌరవ డాక్టరేట్ అందుకోవడం పట్ల చక్రిన్ స్కూల్ విద్యార్థులు హర్షం వ్యక్తంచేశారు.




## భారీ ర్యాలీతో లగిశెట్టి శ్రీనివాస్ నామినేషన్



**సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త :**

సిరిసిల్ల ఎమ్మెల్యేగా ఇండిపెండెంట్ అభ్యర్థిగా లగిశెట్టి శ్రీనివాస్ కొత్త బస్టాండ్ నుండి అంబేద్కర్ చౌరస్తా నుండి గాంధీ చౌక్ మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు భారీ ర్యాలీతో వెళ్లి నామినేషన్ వేశారు. అంబేద్కర్ ,గాంధీ విగ్రహనికి పూల వేశారు. ఈ సందర్భంగా అభ్యర్థి మాట్లాడుతూ బిసి బిడ్డగా ఎమ్మేల్యేగా నన్ను అశీర్వాదించాలని కోరారు. నాటి నుండి నేటి వరకు రెడ్డి, దోరల పాలన నడుస్తుందని అన్నారు.ఒక్కసారి బిసి బిడ్డకు అవకాశం ఇవ్వలని అన్నారు. స్థానికంగా మీతో ఉండి మీ సమస్యల పరిష్కరం కృషి చేస్తానాన్ని అన్నారు. వర్షకాలంలో డైనేజి వ్యవస్థ లేకపోవడంతో బారి వరదలు రావడం జరుగుతుందని సమస్య లేకుండా చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీగాథ మైసయ్య,మేరుగు ముకుందం, గాజుల పరుశురాం సోమిశెట్టి దశరథం, గుంటుక మహేష్, అడెపు విఠల్, పద్మశాలి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 5వ రోజు కొనసాగిన బిజెపి ప్రజా అశీర్వాద్ పాదయాత్ర



**సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త ః**

సిరిసిల్ల పట్టణంలో బిజెపి ఎమ్యేల్యే అభ్యర్థి రాణిరుద్రమ రెడ్డి 5వ రోజు వెంకటేశ్వర అలయం, రాళ్లబావి, పోస్ట్ ఆపీసు,విమల్ టాకిస్,పత్తిపాక వీది, మున్సిపల్ ఆపీస్,సిద్దుల వాడ మీదుగా ప్రజా ఆశీర్వాద పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తు, మీ సమస్యల పరిష్కరంకు స్థానికంగా ఉంటు కృషి చేస్తానాన్ని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, గరిపెల్లి శ్రీనివాస్,వంగ అనిల్ కుమార్, నరేష్, కైలాస్, విజయ్, నరేష్, నవిన్, బర్కం లక్ష్మి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**

పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పుట్టిన రోజును పురష్కరించుకుని మండలంలోని ఓబులాపూర్ గ్రామంలో కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. ఈమేరకు వారు మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఖచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వమే ఆదికారంలోకి వస్తుందని అలాగే కోరుట ్ల నియోజకవర్గంలో కూడా కాంగ్రెస్ జెండా ఎగురుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పల్లె శేఖర్, కొల్లె రాయ్‌రెడ్డి, గడ్డం రాజేందర్, బాదం లింగారెడ్డి, పల్లె కంగనా, ప్రతిపాక శేఖర్, ఆకోల సాయగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ అభ్యర్థి ఒడితల ప్రణవ్‌బాబు

### - బడుగు వర్గాల ప్రజలు విడిచిన బాణాన్ని నేను.. ఆశీర్వదించండి



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** హుజురాబాద్ నియోజకవర్గంలో ఈ నెల 30న జరగబోతున్న శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయాలనుకున్న అరడజన్ మంది అభ్యర్థులు టికెట్ ఆశించిన నీతికి, నిజాయితీకి నిలువెత్తు దర్పణంగా నిలిచిన సింగాపూర్ రాజేశ్వర్‌రావు మనమడు, చిన్నవయస్కుడైన ఒడితల ప్రణవ్‌బాబును ఏఐసిసి, పిసిసి అధిష్టానాలు హుజురాబాద్ నియోజకవర్గంలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు పోటీగా విద్యావంతున్ని కాంగ్రెస్ అభ్యర్థిగా నిలబెట్టారు. బుధవారం మంచి రోజు కావడంతో ఒడితల ప్రణవ్‌బాబు సింగాపూర్‌లోని తన ఇంటి వద్ద తల్లిదండ్రులకు పాదాబివందనం చేసి వారి దీవెనలు పొంది కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో హుజురాబాద్ కెసి క్యాంపులోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎన్నికల రిటర్నింగ్ అధికారి నిబంధనల మేరకు ప్రణవ్‌బాబుతో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పత్తి కృష్ణారెడ్డితో కలిసి 5వ్యక్తులు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్‌రాజుకు రెండు సెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేసారు.

**బడుగు వర్గాల ప్రజలు వదిలిన బాణాన్ని..** హుజురాబాద్ నియోజకవర్గంలో గత 40 సంవత్సరాలుగా పలు రాజకీయ పార్టీలు ఒక్కొక్కరు 20 సంవత్సరాల చొప్పున పాలన సాగించారు. వారి పాలనలో ఎస్సి, బిసి, మైనార్టీ వర్గాలతో పాటు అనగారిన ప్రజలు అన్ని విధాల మోసపోయారని, ఇక ఆ మోసాలను ఎదురించడానికి వారి బిడ్డగా నన్ను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికల రణరంగంలో నిలిపారని, వారి ఆశయాలకు అనుగుణంగా నియోజకవర్గంలో నడుచుకుంటానని, ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ విజయం ఖరారు అయిపోయిందని, కాంగ్రెస్ అభ్యర్థి ఒడితల ప్రణవ్‌బాబు వాడిగా, వేడిగా మీడియాతో మాట్లాడారు. ఏ రాజకీయ పార్టీల నేతలు ఎంతోకాలం సానుభూతి మాటలతో సాగాదీసుకువచ్చారని, ఇక వారి స్వార్థ పూరిత రాజకీయాలు, రాజ్యాధికారం కోసం చేసే రాజకీయాలు, వారి పదువుల కాంక్ష కోసం వెంపర్లాడే రాజకీయాలు హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రజలు ఈ నెల 30న పాతేరయడానికి సంపిద్దులై ఉన్నారన్నారు. ఆ బడుగు వర్గాల బిడ్డగా వారు వదిలిన ఈ బాణం నియోజకవర్గంలోని 106గ్రామాల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నానన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు సాధించి అధికారంలోకి రాబోతున్నదని, హుజురాబాద్‌లోను అవ్వే ఫలితాలు రాబోతున్నాయని ప్రణవ్‌బాబు ఆశభావం వ్యక్త చేసారు. హుజురాబాద్‌లో మార్పుకోసం ఈ ఎన్నికల బరిలో ఉన్నారాన్నారు. ఇక హుజురాబాద్‌లో అరచకాలు, దౌర్జన్యాలు అరికట్టేందుకు యువత, మహిళలు, విద్యార్థులు నడుం బిగించారని, అన్ని వర్గాల ప్రజల ఆశయాల కోసం మీ అందరి గుండెల్లో నిలిచిపోయే విధంగా హుజురాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపాస్తినని ప్రణవ్‌బాబు అభయం ఇచ్చారు. ఆయన వెంట సీనియర్ కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

### - నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ - ఒక్కసారి ఆశీర్వదించి అసెంబ్లీకి పంపండి
### - 40 ఏళ్లుగా జరగని అభివృద్ధిని చేసి చూపిస్తా
### - జగిత్యాలను శాంతికి నిలయంగా మారుస్తా
### - నామినేషన్ వేసిన బిజెపి అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ భోగ శ్రావణి
### - భారీగా తరలివచ్చిన బిజెపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రతి సంక్షేమ పథకంలో కేంద్ర ప్రభుత్వం వాటా ఉందని బిజెపి అధికారంలోకి వస్తే తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందుతుందని నిజాంబాద్ ఎంపి అరవింద్ పేర్కొన్నారు.జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ,జగిత్యాల బిజెపి అభ్యర్థి డాక్టర్ భోగ శ్రావణి బుధవారం నామినేషన్ దాఖలు చేశారు.ర్యాలీలో పాల్గొన్న ధర్మపురి ఎంపి అరవింద్ మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో అభివృద్ధి ఏం చేసిందో తెలియదుకానీ అవినీతి అక్రమాలు ఎక్కువగా జరిగాయని పేర్కొన్నారు.బిజెపితోనే దేశ అభివృద్ధితో పాటు రాష్ట్రాల అభివృద్ధి చెందాయని తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ఎమ్మెల్యేలను గెలిపించాలని పేర్కొన్నారు.రాష్ట్రానికి ప్రతి సంక్షేమ పథకంలో కేంద్రం వాటా ఉంటుందని ప్రతి డబుల్‌బెడ్‌రూంలో కానీ రోడ్లలో కానీ మరుగుదొడ్డు కానీ ఇలా ప్రతి సంక్షేమ పథకంలో కేంద్ర వాటా లేనిదే అభివృద్ధి జరగలేదన్నారు.జగిత్యాల బిజెపి అభ్యర్థిగా భోగ శ్రావణిని అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపించాలని పేర్కొన్నారు.అంతకుముందు జగిత్యాల పట్టణంలోని కృష్ణానగర్‌లో గల తమ నివాసం నుంచి భారీ సంఖ్యలో బిజెపి నాయకులు,కార్యకర్తలు,అనుబంధ సంఘాల నాయకులు,అబిమానులతో కలిసి జగిత్యాల పట్టణంలోని మార్కండేయ దేవాలయంలో ముందుగా విశేష పూజలు నిర్వహించారు.అనంతరం అక్కడి నుంచి ర్యాలీగా కొత్త బస్టాండ్ వరకు వచ్చారు.అక్కడ నిజామాబాద్ ఎంపి,కోరుట్ల బిజెపి అసెంబ్లీ అభ్యర్థి ధర్మపురి అరవింద్‌తో కలిసి కొత్త బస్టాండ్ నుంచి టవర్ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ఒకసారి అవకాశం ఇవ్వండి.జగిత్యాల బిజెపి అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ భోగ శ్రావణి మాట్లాడుతూ రోజులు,వ్యక్తులు,విధానాలు మారుతున్నాయని, ప్రజలుకూడా జగిత్యాలలో మార్పును కోరు కుంటున్నారని, ఆ మార్పు బిజెపితోనే సాధ్యమని అన్నారు. గతంలో ఉగ్రవాద దాడులు జరిగాయి.

# రైతుల సంక్షేమం కోసం కేసిఆర్ నిరంతరం కృషి

### - రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

**ధర్మపురి,ప్రభాతవార్త :** రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.ధర్మపురి మండలకేంద్రంలో మున్నూరుకాపు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించగా కార్యక్రమానికి మంత్రి కొప్పుల ఈశ్వర్,జెడ్పి చైర్మన్ దావ వసంతలు హాజరయ్యారు.సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మున్నూరుకాపు కులస్తుల్లో అధిక సంఖ్యలో రైతులే ఉంటారని,వ్యవసాయ సాగు చేసేది ఎక్కువగా మున్నూరు కాపు కులస్తులేనని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ రైతు పక్షపాతి అని,రైతుల సంక్షేమం కోసం రైతు భీమా, రైతుబంధు, పథకాలను అమలు చేయడమే కాకుండా రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు.రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న బారాసా పార్టీని త్వరలో జరగనున్న ఎన్నికల్లో మద్దతు తెలపాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ,మున్నూరుకాపు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# లక్ష కోట్లతో కట్టి కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై సిఎం కేసిఆర్ నోరు విప్పకపోవడంతో సర్వత్రా విమర్శలు

### - కాంగ్రెస్ అధికారంలోకి వస్తే భూములు పోతాయని తప్పుడు ప్రచారం
### - ఎవరి భూములు ఎక్కడికి పోవు, ధరణిలో ఉన్న లోపాలు సరి చేస్తాం
### - ఎఐసిసి కార్యదర్శి, ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని ఆర్‌కె గార్డెన్‌లో బుధవారం ఎఐసిసి కార్యదర్శి, మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పెద్దపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణా రావులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై సిఎం కెసిఆర్ నోరు విప్పకపోవడంపై రాష్ట్ర వ్యాప్తంగా విమర్శలకు దారి తీస్తున్నాయని, అందుకు నిదర్శనమే కాళేశ్వరం అవినీతి అని కెసిఆర్‌పై వారు మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే భూములు పోతాయని బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌పై విష ప్రచారం చేస్తున్నారని, ఎవరి భూములు ఎక్కడికి పోవని, ధరణిలో ఉన్న లోపాలను సరి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని అన్నారు. ఎన్నికల నేపథ్యంలో నిన్న బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, సిఎం కెసిఆర్ పెద్దపల్లి పర్యటనలో భాగంగా మంథని, పెద్దపల్లి నియోజక వర్గాలకు ఎలాంటి హామీలు ఇవ్వకుండా 9 సంవత్సరాలట నుంచి మోసపూరిత మాటలతో తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారని, ఇలాంటి వాగ్దానాలు ఇక ముందు తెలంగణ ప్రజలు సిఎం కెసిఆర్ చెప్పే కల్లబొల్లి మాయ మాటలు నమ్మబోరని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహిస్తున్న సభలో సిఎం కెసిఆర్ ప్రజల ఆలోచన విధానం మార్చే విధంగా కాంగ్రెస్ పార్టీపై విష ప్రచారం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలోనే కరెంట్‌కి ఇబ్బంది రాకుండా స్టేట్ గ్రిడ్ సెంట్రల్ గ్రిడ్‌కు అనుసంధానం చేసే ప్రక్రియ ప్రారంభించిందని గుర్తు చేశారు. రైతులకు ఉచితంగా విద్యుత్‌ను కాంగ్రెస్ ప్రభుత్వమే అందించిందని గుర్తు చేశారు. రైతులకు పారిశ్రామిక వేత్తలకు కరెంట్ సమస్యలు రాకూడదని భావించి జైపూర్ విద్యుత్ ప్లాంట్‌తోపాటు భూపాలపల్లి థర్మల్ పవర్ స్టేషన్ విభజన చట్టంలో క్రిటికల్ సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. పెద్దపల్లి కలెక్టరేట్‌లో ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో డిఆర్‌ఓను నియమించలేదని, పూర్వీకులు తరతరాలుగా కాపాడుకున్న సహ సంపద వనరులు ఇసుక, మట్టి మాఫియా దారులు ఇతర ప్రాంతాలకు అమ్ముకొని కోట్లు గడిస్తున్నారని నాయకులపై ధ్వజమెత్తారు. జిల్లాకు చెందిన 5వేల కోట్ల డిఎంఎఫ్‌టి నిధులను ఇతర ప్రాంతాలకు తరలించి ఆ ప్రాంతాలు అభివృద్ధి చెందేలా చేశారని అన్నారు. ఆ 5వేల కోట్ల నిధులతో జిల్లాతోపాటు మంథని, రామగుండం నియోజక వర్గాలు ఎంతో అభివృద్ధి చెంది ఉండేవని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే క్యాబినేట్‌లో ప్రత్యేక సమావేశంలో బిల్లు ప్రవేశ పెట్టి ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో మొదటి వారంలో పిఆర్‌సితోపాటు జీతాలు చెల్లిస్తామని ఆయన అన్నారు. సమావేశంలో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ పెద్దపల్లి అభ్యర్థి విజయరమణా రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు గజమాల వేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనతో ఎఐసిసి కార్యదర్శి, మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కేక్ కట్ చేయించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు

### - రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందేలా చూస్తానని రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ అన్నారు. అల్లూరు గ్రామంలో నివసించే రాజన్నలను బుధవారం సాయంత్రం ఆయన కలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను ఇస్తామని, 10లక్షల వరకు ఉచిత వైద్యం ఆరోగ్య శ్రీ ద్వారా చేసుకోవచ్చని, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, సొంత స్థలం ఉన్న వారికి ఇల్లు కట్టుకోవడానికి 5లక్షల రూపాయలు ఇస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ చేతి గుర్తుకు ఓటు వేసి నాకు అవకాశం ఇవ్వాలని కోరారు. అనంతరం నర్రావుల భీమయ్య ఇటీవల మరణించగా, వారి కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులున్నారు.



# వృద్ధురాలికి మాయ మాటలు చెప్పి బంగారంతో ఉడాయించిన దుండగుడు

- సీసీ కెమెరాల్లో రికార్డు అయిన నిందితుడు దృశ్యం





**చిగురుమామిడి, ప్రభాతవార్త :** ఒంటరిగా ఉన్న ఓ వృద్ధురాలికి ఉచితంగా గ్యాస్ సిలిండర్ కనెక్షన్ ఇస్తానని నమ్మ బలికి బంగారు ఆభరణాలతో ఉడాయించిన సంఘటన చిగురుమామిడి మండలం కొండాపూర్‌లో జరిగింది. పోలీసులు, స్థానికులు, బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన దరిపెల్లి లచ్చమ్మ (73) అను వృద్ధురాలు బుధవారం రోజున ఉదయం సమయంలో తన ఇంట్లో ఉండగా ఒక పల్సర్ బైక్‌పై గుర్తు తెలియని వ్యక్తి వచ్చి నీకు ఉచితంగా గ్యాస్ సిలిండర్ కనెక్షన్ మంజూరీ అయిందని చెప్పి వివరాలు అడిగినట్టు నటించి ముందుగా మీరు ఒక ఫోటో దిగాలని చెప్పి, ఫోటోలో బంగారు ఆభరణాలు కనిపించవద్దని, ఒంటిమీద నుండి అభరణాలు తీసివేయాలని తెలపగా వాటిని తొలగించి పక్కన పెట్టానని, ఈ లోగా ఫోటో తీసే క్రమంలో ఇదివరకే మీ ఇంట్లో ఉన్న పాత గ్యాస్ సిలిండర్ ఫోటోలో కనిపిస్తుందని దానిని తొలగించాలని దుండగుడు కోరడంతో లచ్చమ్మ ఇంట్లోకి వెళ్ళి తిరిగి వచ్చే సరికి అక్కడే ఉంచి వెళ్ళిన బంగారు వస్తువులతో దుండగుడు ఉడాయించినట్లు బాధితురాలు ఫిర్యాధులో పేర్కొన్నట్లు ఎస్సై బండి రాజేష్ తెలిపారు. నిందితుడు బైక్‌పై వచ్చిన దృశ్యాలు సీసీ కెమెరాలో నిక్షిప్తమైనట్లు, పూర్తి ఆధారాల కోసం వెతుకుతున్నామని వీలైనంత తొందరలోనే పట్టుకుంటామని ఎస్సై తెలిపారు. సీసీ కెమెరాలో రికార్డు అయిన చిత్రాల ఆధారంగా నిందితుడి ఆచూకీ ఎవరికైనా తెలిస్తే వెంటనే పోలీస్ స్టేషన్‌కు సమాచారాన్ని ఫోన్ ద్వారా (8712670772) గానీ ప్రత్యక్షంగా గానీ తెలపాలని, అపరిచితులతో అప్రమత్తంగా ఉండాలని ఎస్సై బండి రాజేష్ కోరుతున్నారు.

# కరీంనగర్ వార్త

# అభివృద్ధి చేస్తా...ఆదరించండి

- మానకొండూర్ కాంగ్రెస్ అభ్యర్థి డా.కవ్వంపల్లి సత్యనారాయణ..



**తిమ్మాపూర్,ప్రభాత వార్త:** అభివృద్ధి చేస్తా గెలిపించాలని మానకొండూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యేఅభ్యర్థి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మానకొండూర్ నియోజకవర్గం తిమ్మాపూర్ మండలం పోరండ్ల, మల్లాపూర్,ఇందిరానగర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించగా ఆయా గ్రామాల్లో ప్రజలు ,కాంగ్రెస్ శ్రేణులు,మహిళలు కోలాటాలు,డప్పుచప్పుల్లతో ఘన స్వాగతం పలికారు.అనంతరం కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మానకొండూర్ నియోజకవర్గ ప్రజలు మార్పు కోరుతున్నారని అన్నారు. చేతి గుర్తుకు ఓటు వేసి,తనను అధిక మోజార్టీతో గెలిపించాలని కోరారు. మానకొండూర్ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని అన్నారు.నియోజక వర్గ ప్రజలకు ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధికి పాటుపడుతానని అన్నారు.కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు ప్రజలకు చేసింది ఏమిలేదన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రమణారెడ్డి,మాజీ మార్కెట్ కమీటి చైర్మన్ గోగూరి నర్సింహారెడ్డి,ఎస్.ఎల్ గౌడ్,ఆశిక్‌పాషా,సమద్,ఎల్కపల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ మహోత్సవ ఆశీర్వాద సభను విజయవంతం చేయండి

- రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఈ నెల 9వ తేదీన గురువారం నాడు నామినేషన్‌ను పురస్కరించుకొని గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఏర్పాటు చేసిన నామినేషన్ మహోత్సవ ఆశీర్వాద సభకు హాజరై తనను ఆశీర్వదించాలని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ నియోజక వర్గ ప్రజలను కోరారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన బిఆర్ఎస్ రామగుండం ఇన్‌ఛార్జి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారదాసు లక్ష్మణ్ రావుతో కలిసి మాట్లాడారు. 2018లో స్వతంత్ర అభ్యర్థిగా ఎమ్మెల్యే బరిలో నిలిచిన తనకు సహాయ, సహకారాలు అందించి, సంపూర్ణ మద్దతు తెలిపి 26వేల మెజారిటీతో గెలిపించారని, ఈ ప్రాంత ప్రజలు తనను కష్ట కాలంలో కడుపులో పెట్టుకొని సంజీవని ఇచ్చి కాపాడారని, వారి రుణం తీర్చుకునేందుకు నియోజక వర్గంలో మెడికల్ కళాశాలతోపాటు ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టానని అన్నారు. ఇక్కడి పరిస్థితులను వివరించి, సిఎం కెసిఆర్‌ను ఒప్పించి, జిల్లా కేంద్రం కాకపోయిన మెడికల్ కళాశాలను తీసుకు రాగలిగానని అన్నారు. రామగుండం నియోజక వర్గంలో కార్మిక, కర్షక, సకల వర్గాల ప్రజల సంక్షేమం కోసం, ప్రతిక్షణం ప్రజాహితం కోసమే పని చేశానని అన్నారు. ఈ నెల 30న జరుగబోయే ఎన్నికల్లో రామగుండంలో గులాబీ జెండా ఎగురవేయ్యాలని, భారీ మెజారిటీతో గెలిపించి, తనకు మరోమారు ఎమ్మెల్యేగా సేవ చేసే అదృష్టాన్ని కలిగించాలని, కెసిఆర్‌ను హ్యాట్రిక్ సిఎంగా చేయాలని కోరారు. మీ ఆశీర్వాదం కోసం నామినేషన్ మహోత్సవ ఆశీర్వాద సభను ఏర్పాటు చేశానని, గురువారం స్థానిక జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం ఉదయం 10గంటలకు జరుగనున్న నామినేషన్ మహోత్సవ ఆశీర్వాద సభకు నియోజక వర్గంలోని అన్ని కులాలు, అన్ని మతాలు, అన్ని వర్గాల ప్రజలు వేలాదిగా తరలి వచ్చి తనను ఆశీర్వదించాలని కోరారు. అనంతరం సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి మూల విజయారెడ్డి, కౌశిక హరి, నడిపల్లి మురళీధర్ రావు తదితరులున్నారు.

## విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి



**చందుర్తి, ప్రభాతవార్త:** సంక్షేమ వసతి గృహ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు చందుర్తి ఎస్సీ సంక్షేమ వసతి గృహ అధికారి రవీంద్ర స్వామి అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో ఎస్సీ సంక్షేమ వసతి గృహంలో విద్యార్థులకు బుధవారం బట్టర్ మిల్క్, ఆలు బిర్యానీ, కోడిగుడ్లు అందజేశారు. అలాగే ప్రతి వారం చికెన్ బిర్యాని ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు అన్ని రకాల వసతులు కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## పాడి పశువులకు గర్భకోశ నివారణ శిబిరాలు



**తిమ్మాపూర్,ప్రభాత వార్త:** పాడిపశువుల పునరుత్పత్తి సమస్యల అవగాహన పై రాష్ట్రస్థాయిలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని తెలంగాణ పశు వైద్యాధికారులకు పది రోజులు శిక్షణ కార్యక్రమం కరీంనగర్‌లో నిర్వహించడం జరిగింది.అందులో భాగాంగ బుధవారం మండలంలోని పోరండ్ల, మల్లాపూర్ గ్రామాల్లో మండల పశువైద్యాదికారి సురేందర్ సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గర్భ కోశ వ్యాధుల నివారణకు శిబిరాన్ని నిర్వహించి 80 ఆవులకు,65 గేదలకు పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేసినట్లు డాక్టర్ సురేందర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ డా.ఎస్.లింగారెడ్డి, భోదనానిపుణులు డా.డి.విజయ కుమార్‌శర్మ,డాక్టర్ యం ఓటేశ్వర్ రావు, డా.దివ్య, డా,సాయి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## జడ్పిటిసి వాహనం తనిఖీ

**చందుర్తి, ప్రభాతవార్త:** సాధారణ ఎన్నికలను పురస్కరించుకొని చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో వేములవాడ-కోరుట్ల ప్రధాన రహదారిపై బుధవారం చందుర్తి జడ్పిటిసి సభ్యులు నాగం కుమార్ వాహనాన్ని పోలీసులు తనిఖీ చేశారు. ఎన్నికల నేపథ్యంలో క్షుణ్ణంగా వాహనాన్ని తనిఖీ చేసి వదిలి పెట్టారు.



# వినియోగదారులతో మార్యాదగా ప్రవర్తించాలి

- జిల్లా విద్యుత్ ఎస్ఈ సత్యనారాయణ



**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** వినియోగదారులతో మార్యాదగా ప్రవర్తిస్తూ వారి సమస్యలను వెంటనే పరిష్కారించాలని జిల్లా విద్యుత్ ఎస్ఈ సత్యనారాయణ విద్యుత్ ఆధికారులకు సూచించారు. బుధవారం టిఎస్ ఎన్‌పిడిఎల్ జిల్లా పరిధిలోని మెట్‌పల్లి సబ్ డివిజన్, మల్లాపూర్ సబ్ డివిజన్ పరిధిలోని విద్యుత్ సిబ్బంది అంతర్గత సమర్థత అభివృద్ధి కోసం శిక్షణ, విద్యుత్ సంస్థ కోసం అవగాహన సదస్సును మెట్‌పల్లిలో నిర్వహించారు. ఈ మేరకు ఎస్ఈ సత్యనారాయణ మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుని పనులు చేయాలని అలాగే వినియోగదారులు కూడా విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తల గురించి అవగాహన కల్పించాలని ఇనుప వస్తువులను ఎర్తింగ్ చేసుకుని కరెంట్ షాక్ రాకుండా నివారించవచ్చని సూచించారు. 33కెవి, 11కెవి లైన్ నిర్వహణ తరుచుగా చేస్తూ కరెంట్ అంతరాయం లేకుండా సరఫరా చేయాలని 100శాతం బిల్లులు వసూలు చేయాలని విద్యుత్ బిల్లులు ఆన్‌లైన్‌లో చెల్లించేలా వినియోగదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే కరెంట్ బిల్లులు సమాయానికి కొట్టి ఇవ్వాలని రైతులకు బోర్ మోటార్ కనెక్షన్‌కు కావాల్సిన ట్రాన్స్‌ఫార్మర్లు, పోల్‌లు వెంటనే ఏర్పాటు చేయించాలని కాలిపోయిన, పాడైన మీటర్లను వెంటనే మార్చి, సరి అయిన బిల్లులు అందజేయాలని, చెడిపోయిన ట్రాన్స్‌ఫార్మర్‌లను వెంటనే మార్చి పంటలు ఎండిపోకుండా లైన్‌లు పరిశీలించాలని సూచించారు. వినియోగదారులకు సరైన సమయంలో సేవలందిస్తూ మంచి పేరు తీసుకరావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు తిరుపతయ్య, ఎస్ఏఓ మెట్‌పల్లి డిఈ తిరుపతి, డిఈ గంగారాం, డిఈ/ఎం నగేష్, రవీందర్, లక్ష్మణ్, ఏఈలు, ఏఏలు, ఇంజనీర్లు ,విద్యుత్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఈటలను గెలిపిస్తే.. హుజురాబాద్‌కు బంగారు భవిష్యత్తు ఉంటుంది.. జమున



జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: కొద్ది రోజులలో జరగబోతున్న హుజురాబాద్ అసెంబ్లీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా మీ బిడ్డ ఈటల రాజేందర్‌ను మీ అందరు ఆశీర్వదించి గెలిపిస్తే హుజురాబాద్‌కు బంగారు భవిష్యత్తు ఉండబోతుందని ఈటల రాజేందర్ సతీమణి ఈటల జమున అన్నారు. బుధవారం హుజురాబాద్ మండలంలోని బొర్నపల్లి, కొత్తపల్లి, హుజురాబాద్ పట్టణం కుమ్మరివాడలో జమున బిజెపి పార్టీ శ్రేణులతో కలిసి ఇళ్లు ఇళ్లు తిరిగారు. ఈ సందర్భంగా బొర్నపల్లి గ్రామంలో జమున మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు 23సంవత్సరాలుగా నెలకు 20రోజుల పాటు మీ వాకిళ్లలో మీ నీడలో కదలాడిన బిడ్డ ఈటల రాజేందర్. మారో మారు మీ ఆశీస్సులు అందజేయాలని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జమున చేతులెత్తి అభివాదం చేసారు.

భారతీయ జనతా పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని, ప్రధాని మోడి నాయకత్వంలో దేశం అన్ని రంగాలలో రాణిస్తున్నదని, మోడి ఆశీస్సులతో రేపు రానున్న రోజుల్లో హుజురాబాద్ నియోజకవర్గానికి పెద్ద దిక్కుగా నిలుస్తాడని ఆమె అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కుటుంబ పాలనను కొనసాగిస్తున్నదని, 10సంవత్సరాల కాలంలో వారి కుటుంబంలో అందరికి ఉద్యోగాలు వచ్చినయ్ తప్ప రాష్ట్రంలో ఎస్సి, బిసి, మైనార్టీ ప్రజలకు ఒరిగేందేమి లేదన్నారు.

కేసిఆర్ కుటుంబ పాలనతో దోపిడి విధానాలతో రాష్ట్ర ప్రజలు విసుగెత్తి పోయారని, ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, ఆ మార్పు హుజురాబాద్‌తోనే ప్రారంభమైందని జమున గుర్తు చేసారు. కాంగ్రెస్ 11సార్లు గెలిచి ఏమి చేయలేకపోయిందని, బిఆర్ఎస్ గెలిచి వారి కుటుంబం బాగుపడ్డదని, రాష్ట్ర ప్రజలు బాగుపడాలంటే భారతీయ జనతా పార్టీని గెలిపించుకుని తీరాలన్నారు.

బొట్టు పెడితే ఓట్టు వేసినట్లే..

ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం గ్రామాలలో తిరుగుతున్న ఈటల జమునకు కర్ణాటక పార్లమెంట్ సభ్యురాలు తేజస్విని గౌడ గ్రామాలలో మహిళలు నుదుట బొట్టు పెట్టి చెబుతున్నాము.. ఓట్టేసినట్లే మా ఓట్లు మీకే వేస్తాము. అంటూ నుదుట తిలకం దిద్దుతూ శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జమున వెంట జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్‌రావు, మాడ గౌతమ్‌రెడ్డి, గంగిశెట్టి రాజు, బిజెపి అధికార ప్రతినిధి కంకణాల రమాదేవి, వోడ్నాల చంద్రిక, విజయ్‌లతో పాటు పలువురు బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.

## అమ్మ, అక్క, చెల్లి దండం పెట్టి అడుగుతున్న ఒక్క అవకాశం ఇవ్వండి.. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కౌశిక్ రెడ్డి



జమ్మికుంట, ప్రభాత వార్త: అమ్మ, అక్క, చెల్లి దండం పెట్టి అడుగుతున్న ఒక్క అవకాశం ఇవ్వండి, 20 ఏళ్ళుగా చేయని అభివృద్ధి 5 సంవత్సరాలలో చేసి చూపిస్తానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 1,2వ వార్డులలో, మండలంలోని పాపయ్యపల్లి, బిజిగిరి

షరీఫ్, నాగంపేట గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కౌశిక్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నుంచి ఇప్పటి వరకు ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన గొప్ప నాయకుడు సిఎం కేసీఆర్ అని అన్నారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా రైతు రుణమాఫీ, రైతులకు వ్యవసాయానికి 24 గంటలు కరెంటు అందించి రైతు బిడ్డగా పేరుగాంచాడని అన్నారు. గత 20 సంవత్సరాలుగా ఏడుసార్లు ఇక్కడి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ గెలిపిస్తే నియోజకవర్గానికి చేసిందేమి లేదన్నారు. ఉప ఎన్నికల కష్టకాలంలో కూడా గెలిపిస్తే కనీసం రెండున్నర సంవత్సరాలుగా ఒక్కసారి కూడా నియోజకవర్గానికి రాకపోవడం బాధాకరమని అన్నారు. నాకు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే ఐదు సంవత్సరాల లోపు హుజురాబాద్ నియోజకవర్గాన్ని సిద్ధిపేట తరహాలో అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. ఐదు సంవత్సరాలలో హుజురాబాద్ ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయకుంటే మరోసారి ఓటు కోసం మీ ముందుకు రానని అన్నారు. గత 15 సంవత్సరాలుగా మీ కోసమే సేవ చేస్తున్నానని, ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింత సేవ చేసుకునే అవకాశం ఉంటుందని వేడుకున్నారు. పేదోళ్ళ కోసం కేసీఆర్ కొత్త మేనిఫెస్టో ను రూపొందించారని అన్నారు. మేనిఫెస్టోలో ముఖ్యంగా రెండువేల పెన్షన్ రూ. 5000, వికలాంగుల పెన్షన్ 4000 నుండి 6వేలకు పెంచనున్నామని తెలిపారు. మహిళల కోసం సౌభాగ్య లక్ష్మి పథకం కింద ప్రతినెల 3000 రూపాయలు ఇవ్వనున్నామని, అలాగే గ్యాస్ సిలిండర్ ని కూడా కేవలం 400 కే అందిస్తామన్నారు. ఆరోగ్య శ్రీ పథకాన్ని ఐదు లక్షల నుంచి 15 లక్షలకు పెంచనున్నామని, కేసీఆర్ ధీమా ఇంటింటికి భీమా అనే పథకం ద్వారా రేషన్ కార్డు ఉన్న ఇంట్లో ప్రమాదవశాత్తు ఎవరైనా మరణిస్తే ఆ కుటుంబానికి 5 లక్షల ప్రభుత్వం తరపున అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు టంగుటూరి రాజ్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు బొంగోని వీరన్న, మారేపల్లి బిక్షపతి, పాపయ్యపల్లి సర్పంచ్ వజ్జపల్లి ఆగయ్య, బిజిగిరి షరీఫ్ సర్పంచ్ రాచపల్లి సదయ్య, నాగంపేట సర్పంచ్ చందుపట్ల స్వాతి, చిన్ని కృష్ణారెడ్డి శాయంపేట గ్రామ సర్పంచ్ ఆకినపల్లి సుజాత భద్రయ్య, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మద్యం అమ్మిన, సరఫరా చేసిన చర్యలు తప్పవు..

### ఎక్సైజ్ సిఐ అక్బర్ హుస్సేన్

జమ్మికుంట, ప్రభాత వార్త: తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అక్రమంగా మద్యం అమ్మిన, సరఫరా చేసిన చట్ట ప్రకారం చర్యలు తప్పవని జమ్మికుంట ఎక్సైజ్ సిఐ అక్బర్ హుస్సేన్ హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని డిప్యూటి కమీషనర్ ఎక్సైజ్ కరీంనగర్ జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి కరీంనగర్ జమ్మికుంట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని 3 మండలాలైన జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాల పరిధిలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు అక్రమంగా మద్యం నాటుసారాయి అమ్మినా వారిపై దాడులు చేసి మొత్తం 184 కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. 190 లీటర్ల నాటు సారాయి, 1,28,444 లీటర్ల బెల్లం పానకం, 576 కిలోల బెల్లంను, 278 లీటర్ల మద్యం బాటిళ్ళ సీసాలను స్వాధీ నం చేసుకోని, 3 ద్విచక్రవాహనాలను సీజ్ చేయటం జరిగిందని తెలిపారు. 130 మందిని అక్రమంగా మద్యం, నాటు సారాయి అమ్మకుండా ఉండడానికి ముందస్తుగా తహాశీల్దార్ ల వద్ద బైండోవర్ చేసినట్లు తెలిపారు. అక్రమంగా మద్యం అమ్మినా, నిల్వ చేసినా, నాటు సారాయి మద్యం సరఫరా చేసినా, అమ్మినా ఎన్నికల నిబంధనలలో భాగంగా వారిపై అటువంటి సమాచారం ఉన్న ట్రోల్ ఫ్రీ నంబర్ 8019263862, 1800 - 425 - 2593 కి లేదా ఎక్సైజ్ స్టేషన్ సిఐ నెంబర్ 871265812 కు సమాచారం ఇవ్వాలని, వారి పేరును గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే తెలంగాణలో అభివృద్ధి సాధ్యం..



జమ్మికుంట, ప్రభాత వార్త: కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం అని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగూరు సదయ్య అన్నారు. జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 1,2,3,7,16వ వార్డులలో సోనియా గాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను ఇంటింటికి గడపగడపకు తిరుగుతూ చేతి గుర్తుకు ఓటు వేయాలని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ ని గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ జాయింట్ కో ఆర్డినేటర్ చిన్నింటి నాగేంద్ర, పోతుల శ్రీనివాస్, గడ్డం రమేష్, ఎడ్ల మహేందర్, గుర్రపు ప్రవీణ్, లోకిని అంజి తదితరులు పాల్గొన్నారు.

## హుజూరాబాద్ వార్త



## తహశీల్దార్ ఎదుట పాత అక్రమ మద్యం నేరస్థుల బైండోవర్

వీణవంక, ప్రభాత వార్త: వీణవంక, జమ్మికుంట, ఇల్లందకుంట మండలాల్లో ఎన్నికల నియామవళి అమల్లోకి వచ్చినప్పటి నుండి పై మండలాల నుండి అక్రమ మద్యం, నాటు సారా అమ్మిన వ్యక్తులపై దాడి చేసి 184 మంది కేసులు నమోదు చేసిన్నట్లు ఎక్సైజ్ సిఐ అక్బర్ హుస్సేన్ బుధవారం తెలిపారు. ఈ దాడుల్లో 190 లీటర్ల నాటుసారా, 28,444 లీటర్ల బెల్లం పానకం, 576 కిలోల బెల్లం, 278 మద్యం బాటిళ్ళుతో పాటు మూడు ద్విచక్ర వాహనాల ను స్వాధీన పరచుకున్నట్లు తెలిపారు. తిరిగి నాయమావళి పాటించాలని ముందస్తుగా పై పాత నేరస్థులను ఆయా మండల తహశీల్ధార్ ఎదుట హజరుపరిచినట్లు తెలిపారు. తిరిగి ఎన్నికల నియామవళిని ఉల్లంఘించినట్లు అయితే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.

## ఘనంగా టిపిసిసి అధ్యక్షుని జన్మదిన వేడుకలు



వీణవంక, ప్రభాత వార్త: వీణవంక మండల కేంద్రంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతల శ్యామ్ సుందర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మండల పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ కర్ర భగవాన్ రెడ్డి, నాయకులు మిరియాల సమ్మిరెడ్డి, నాగిడి రామ్ రెడ్డి, మేకల రవీందర్ రెడ్డి, నల్లగోని వీరన్న, యాదగిరి, వెంకన్న, హరీష్ రెడ్డి,అనిల్ రెడ్డితో పాటు అజయ్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన పంగిడిపల్లి ఉప సర్పంచ్



కమలాపూర్, ప్రభాత వార్త: కమలాపూర్ మండలం పంగిడిపల్లి ఉప సర్పంచ్ బెజ్జంకి రాజు, కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. బిజెపి పార్టీలో ఉన్న పంగిడిపల్లి గ్రామ ఉప సర్పంచ్ బెజ్జంకి రాజు, పంగిడిపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు తిప్పారపు యుగంధర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ బాబు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి కొనసాగుతున్న చేరికలు

### కాంగ్రెస్‌లో చేరిన కొండ్రికర్ల మాజీ సర్పంచ్

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త : మెట్‌పల్లి మండలంలోని కొండ్రికర్ల గ్రామ సర్పంచ్ పుల్ల కిష్టాగౌడ్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు సమక్షంలో కాంగ్రెస్‌లోకి చేరగా కండువ కప్పి బుధవారం పార్టీలోకి ఆహ్వానించారు. ఈ మేరకు జువ్వాడి మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి ఏం జరగలేదని ప్రజలు, నాయకులు అభివృద్ధిని ఆశిస్తూ కాంగ్రెస్‌లోకి చేరుతున్నారాని ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీయే అటు రాష్ట్రంలో, ఇటు నియోజకవర్గంలో అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలోనే ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయని బిఆర్ఎస్ పాలనలో అవినీతే పెరిగిందే తప్ప అభివృద్ధి జరిగిందేమి లేదని ఈ విషయాన్ని ప్రజలు, రైతులు, కార్మికులు, నిరుద్యోగులు గమనించారాని వారు ఖచ్చితంగా కాం గ్రెస్‌కు ఓటు వేస్తారాని తెలిపారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి, సంతోష్, లింగారెడ్డి, జెట్టి లక్ష్మన్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# చివరి శ్వాస వరకు రామగుండం ప్రాంత అభివృద్ధికి పని చేస్తా

**- కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



చివరి శ్వాస వరకు రామగుండం ప్రాంత అభివృద్ధికి పని చేస్తానని కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. బుధవారం గణేష్ నగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గొర్రె సతీష్ యాదవ్, రమేష్ రెడ్డి, ఐరుపాల మీనేష్, కుమారస్వామి, సింగవేణి తిరుపతి, అప్పల సత్తయ్య, గొర్రె కుమార్, క్రాంతి, వెంకట్, కృష్ణ, చంద్రం, మెడికల్ కృష్ణ, గడ్డి కుమార్ తదితరులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమంగా సంపాదించిన డబ్బుతో ఓట్లు కొందామని ఇక్కడి ఎమ్మెల్యే చూస్తున్నాడని, ప్రతీ ఒక్కరూ ఈ విషయంలో ఆలోచన చేయాలని, ప్రజాహితం కోరుకునే కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి ఒక్క అవకాశం నాకు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, ప్రజలు పాల్గొన్నారు.

# అట్టహాసంగా సోమారపు నామినేషన్

**- వేలాది మందితో జనసంద్రమైన ప్రధాన కూడళ్లు**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం స్వతంత్ర అభ్యర్థిగా రంగంలోకి దిగిన సోమారపు సత్యనారాయణ బుధవారం అట్టహాసంగా నామినేషన్ వేశారు. ఆయన అనుచరులు, అభిమానులు, ప్రజలు భారీ ఎత్తున నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. భారీగా తరలి వచ్చిన అభిమానులతో కలిసి గోదావరిఖని ప్రధాన కూడళ్లలో తిరుగుతూ ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం ప్రజలు తనకు ఎప్పుడూ మద్దతుగా నిలిచారని, గతంలో తనను స్వతంత్ర అభ్యర్థిగా గెలిపించారో, ఈ సారి కూడా తిరిగి స్వతంత్ర అభ్యర్థిగానే గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అవినీతి పరులకు, గుండాలకు, కబ్జాదారులకు, రామగుండం ప్రజలు భయపడరని, అవినీతి రహిత పాలన, అభివృద్ధి కోసం పాటు పడే తనకు మరోసారి అవకాశం కల్పిస్తారని ఈ సందర్భంగా ఆయన అన్నారు. తాను అధికారంలోకి వచ్చాక మిగిలిపోయిన పనులన్ని పూర్తి చేసిన, రామగుండంను తెలంగాణలోనే ఆదర్శ నియోజక వర్గంగా తీర్చిదిద్దుతానని అన్నారు. కార్యక్రమంలో నాయకులు సోమారపు అరుణ్ లావణ్య, మాజీ మేయర్ రాజమణి, కుసుమ, మాజీ కార్పొరేటర్లు పిడుగు కృష్ణ, కోదాటి ప్రవీణ్, వడ్లూరి రవి, రవి నాయక్, మామిడాల చంద్రయ్య, కిషన్ రావు, వీరన్న, పత్తి సంజీవ్, సుభాష్ తదితరులున్నారు.

# బిఎస్‌పిలో చేరిన బిఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు

**- కండువాలు కప్పి ఆహ్వానించిన పెద్దపల్లి అభ్యర్థి దాసరి ఉష**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ఓదెల మండలం బాయమ్మపల్లి, జీలకుంట, గోపాలపల్లి, పెద్దపల్లి మండలం కాసుపల్లి, పెద్దపల్లి పట్టణం 29వ వార్డు, 8వ వార్డు, 25వ వార్డుల నుంచి బుర్ర రవి, ఎస్‌కె ఖలీల్, మామిడాల లక్ష్మీనారాయణ, ఈరుమల్ల కుమార్, గుంటి సతీష్, కదారి తిరుపతితోపాటు 200 మంది బిఎస్‌పి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పెద్దపల్లిలోని బిఎస్‌పి అభ్యర్థి దాసరి ఉష స్వగృహంలో వారికి ఆమె బుధవారం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వానికి 10 సంవత్సరాలు అధికారం కట్టబెడితే దోచుకున్నారే తప్పా ప్రజలకు ఏం చేయలేదని అన్నారు. ఇంకా ఆ పార్టీలను నమ్మి మరల మోసపోవద్దని అన్నారు. కార్యక్రమంలో జిల్లా మహిళా కన్వీనర్ పూరెళ్ల స్వప్న గౌడ్, 8వ వార్డు కౌన్సిలర్ బొంకూరి భాగ్యలక్ష్మి, సురేందర్, సన్నీ, మాజీ 12వ వార్డు కౌన్సిలర్ మర్రిపల్లి సతీష్, రామిల్ల కిషన్, దాసరి కిషన్, బోడ రమేష్ తదితరులున్నారు.

# కాంగ్రెస్ జిల్లా మైనారిటీ ప్రధాన కార్యదర్శిగా ఇబ్రహీం

పాలకుర్తి, ప్రభాతవార్త.



మండలంలోని జీడినగర్ రజ్వీకాలనీకి చెందిన మహ్మద్ ఇబ్రహీం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం ప్రధాన కార్యదర్శిగా ఎంపికయ్యారు. ఈ మేరకు బుధవారం ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు నియామకపు పత్రాన్ని ఇబ్రహీంకు అందజేశారు. మంథనిలో జరిగిన ఓ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య సమక్షంలో ఆయనకు నియామకపు పత్రాన్ని అందజేశారు. ఇబ్రహీం నియామకం పట్ల పలువురు మైనారిటీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ నేతల ప్రచారం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



19వ డివిజన్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి రేశవేని కేశవులు, డివిజన్ అధ్యక్షులు మల్లారెడ్డి తిరుపతి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. బుధవారం వారు ఇంటింటికి తిరుగుతూకాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. ముఖ్య అతిథులుగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండేటి రాజేష్ హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా బూత్‌లో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను భారీ మెజారిటీతో గెలిపించేలా కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు దేవనపల్లి చక్రపాణి, గుండేటి రాజేష్, మొతుకు అవినాష్, బండారి సునీత, సాంబయ్య, ఓదెల కుమార్, రేశవేని స్వరూప కళావతి, అనిత, రజియాబేగం, భారతి, గోడిశెల సతీష్, శ్రీనివాస్, నరేష్, కుమార్ తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

## విద్యుత్ కార్మిక హక్కుల పరిరక్షణకు కృషి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



విద్యుత్ సంస్థలో పని చేస్తున్న కార్మికుల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం (4-58 బిఆర్ఎస్ అనుబంధ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడూరి ప్రకాష్, ఎన్‌పిడిసిఎల్ కంపెనీ ప్రెసిడెంట్ అబ్దుల్ అజీజ్ తెలిపారు. 1104 సంఘానికి చెందిన జెఎల్ఎంపి సతీష్, కె.అరుణ్ కుమార్, ఆన్‌మెన్ కార్మికుడు సిహెచ్.సతీష్, టిఆర్‌వికెఎస్‌లో బుధవారం చేరగా, వారికి కండువాలు కప్పి సాదారంగా ఆహ్వానించారు. రానున్న రోజుల్లో సంఘాన్ని మరింత బలోపేతం చేసేలా ప్రతీ ఒక్కరూ పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డివిజన్ అధ్యక్షుడు గర్శిల్ల ప్రవీణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇల్లందుల ప్రసాద్, మంథని డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మౌలానా, లింగారెడ్డి, నాయకులు బూకారి నాగరాజు, కిరణ్మయి, నర్సయ్య, కొదురుపాక శ్రీనివాస్, ఉప్పులేటి నరేష్ తదితరులున్నారు.

## ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం వికలాంగులు, వృద్ధులు, వితంతువులు తరలి రావాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం వికలాంగులు, వృద్ధులు, వితంతువులు నవంబర్ 11న ఛలో హైదరాబాద్‌కు తరలి రావాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు ఎల్.గోపాల్ పిలుపునిచ్చారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ముందుగా విశ్వరూప మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు. సభకు ప్రధాని మోడీ హాజరవుతున్నారని, అన్ని గ్రామాల్లోని వికలాంగులు, వృద్ధులు, వితంతువులు హాజరు కావాలని కోరారు. విహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు ఐరెడ్డి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు అంబాల రాజేందర్, తేజ, కొంద్ర వివేక్, కనుకుంట్ల ఆకాష్, అంబాల నవీన్ తదితరులున్నారు.

## టిపిసిసి ప్రచార కమిటీ సహ చైర్మన్‌గా పెద్దెల్లి ప్రకాష్

గోదావరిఖని, ప్రభాతవార్త.



టిపిసిసి ప్రచార కమిటీ సహ చైర్మన్‌గా పెద్దెల్లి ప్రకాష్ నియమితులయ్యారు. ఈ మేరకు హైదరాబాద్ గాంధీ భవన్‌లో పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ బి.మహేష్ కుమార్ గౌడ్ నియామకపు ఉత్తర్వులను బుధవారం అందజేశారు. తెలంగాణలో త్వరలో ఏఐసిసి అగ్ర నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలుపర్యటించనున్న తరుణంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి రాష్ట్ర వ్యాప్తంగా పెద్దెల్లి ప్రకాష్ పని చేయాలని సూచించారు. కాగా తన నియామకానికి కృషి చేసిన మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు, సీనియర్ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# పల్లెల్లో జోరందుకున్న ఎన్నికల ప్రచారం

ముస్తాబాద్, ప్రభాతవార్త.

మండలంలోని అన్ని గ్రామాల్లో ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి, బిఎస్‌పి పార్టీల నాయకులు పల్లెపల్లెన ఉదయం సాయంత్రం ప్రచారం ముమ్మరం చేశారు. ఎన్నికల్లో పోటీ చేసే ప్రధాన పారేశ్టుల అభ్యర్థులు ఖరారు కావడంతో ఎక్కడి చూసినా ప్రజలు ఎన్నికల ముచ్చట్లు మాట్లాడుకుంటున్నారు. మహిళకు టికెట్టు కేటాయించినందుకు బిజెపి అభ్యర్థి మద్దతు తెలపాలని కొందరు అంటుండగా, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని మరికొందరు అభిప్రాయ పడుతున్నారు. తెలంగాణ కోసం పోరాటంలో ప్రధాన పాత్ర పోషించి అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ అభ్యర్థికే ఓటు వేయాలని రచ్చబండల వద్ద చర్చలు జరుగుతున్నాయి. ఇదిలా ఉండగా, బిసి బిడ్డకు అవకాశం ఒక్కసారైనా ఇవ్వదా ఈ సారి బిసి వర్గానికి చెందిన బిఎస్‌పి పార్టీ అభ్యర్థికి లేదా సామాజిక సేవకులు ఇండిపెండెంట్ అభ్యర్థి లగిశెట్టి శ్రీనివాస్‌కు అవకాశం ఇవ్వాలని పల్లెల్లో ప్రజలు ముచ్చటించుకుంటున్నారు. ఎన్నికల సమయం దగ్గర పడుతున్నా కొద్ది పల్లెల్లో నాయకుల ప్రచారం జోరందుకోగా, రచ్చబండల వద్ద ప్రజల ఎన్నికల ముచ్చట్లు జోరందుకున్న తరుణంలో ఈ ఎన్నికల్లో చతుర్ముఖ పోరు జరుగనుందని, ఎవరూ గెలిచినా స్వల్ప మెజారిటీతోననే ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

## చల్మెడకే మా మద్ధతు... కారు గుర్తుకే మా ఓటు

**- ఏకగ్రీవ తీర్మానం చేసిన వేములవాడ నియోజక వర్గ రజక సంఘం సభ్యులు**



వేములవాడ, ప్రభాతవార్త.

నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో తమ సంపూర్ణ మద్ధతు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహ రావుకే ఉంటుందని వేములవాడ నియోజక వర్గ రజక సంఘం సభ్యులు ప్రకటించారు. బుధవారం రాత్రి వేములవాడ పట్టణంలోని చల్మెడ నివాసంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినిపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యల సమక్షంలో ఈ మేరకు మద్ధతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. అనంతరం బిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పట వరకు రజకుల సంక్షేమానికి అమలు చేసిన పథకాలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ రజక సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు అక్కిరాజు శ్రీనివాస్, సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు దుబ్బాక రమేష్, ప్రధాన కార్యదర్శి లింగంపల్లి దేవయ్య మదేల్, వర్కింగ్ ప్రెసిడెంట్ మైలారం రాము, నేరెళ్ల నర్సయ్య, ఆయా మండలాల అధ్యక్షులు మొగిలి అంజయ్య, మహేష్, నర్సయ్య, సత్తయ్యలతోపాటు సభ్యులు నవీన్, సాయి, మల్లేశం తదితరులున్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీల్లో ఆర్ఎఫ్‌సిఎల్ టౌన్ షిప్ విద్యార్థుల ప్రతిభ

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని తిలక్ నగర్‌లోని విశ్వం పంక్షన్ హాల్‌లో ఆదివారం 4వ స్టేట్ ఛాంపియన్ షిప్ 2023 టైగర్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన టోర్నమెంట్‌లో గోదావరిఖని విద్యార్థినీ, విద్యార్థులు ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచారు. ముఖ్య అతిథులుగా షటోఖాన్ స్టేట్ చీఫ్ చంద్రశేఖర్, బిఆర్ఎస్ నాయకుడు జెవి రాజు పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్‌కు కరీంనగర్, వరంగల్, పరకాల, మంచిర్యాల, బెల్లంపల్లి, కాగజ్‌నగర్, జగిత్యాల, సిరిసిల్ల, పెద్దపల్లి, హైదరాబాద్ జిల్లాల నుంచి 352 మంది పాల్గొన్నారు. ఇందులో ఆర్ఎఫ్‌సిఎల్ టౌన్‌షిప్‌కు చెందిన జపాన్ షిటర్యు కరాటే స్కూల్ విద్యార్థులు శ్రీజజ, ఆహిల్, శ్రీ వాసు, శిరీష్‌లు పలు పతకాలు సాధించారు. వీరిని, కోచ్ శ్రీనివాస్‌ను ఆర్ఎఫ్‌సిఎల్ సిజిఎం సుధీర్ కుమార్ జా, జిఎం బికెవిట్టల్ కుమార్, కరాటే స్కూల్‌కు చెందిన స్టేట్ ప్రెసిడెంట్ ఎం.రమేష్, సీనియర్ ఇన్‌స్ట్రక్టర్స్ ఎస్.శ్రీనివాస్, శ్రావణ్ కుమార్, నిదిష్ కుమార్, రోహిత్‌కుమార్, నివేదన రెడ్డి, శివ కైలాస్ రెడ్డి, సంజన, అభిజ్ఞ, శుభశ్రీ, మేఘనలు అభినందించారు.

## బిసి మహిళా ఆదరించి, భారీ మెజారిటీతో గెలిపించండి

వేములవాడ, ప్రభాతవార్త.

బిసి మహిళా ఆదరించి, భారీ మెజారిటీతో గెలిపించాలని బిజెపి మహిళా అభ్యర్థి తుల ఉమ కోరారు. బుధవారం బిజెపి అభ్యర్థిగా ఆమె నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిసి మహిళగా టికెట్ ఇచ్చినందుకు బిజెపికి కృతజ్ఞతలు తెలిపారు. దొరల పాలనను అంతం చేసే వరకు పోరాటం ఆగదని పేర్కొన్నారు. నియోజక వర్గం ఏర్పడినప్పటి నుంచి ఒకే కుటుంబం పాలిస్తుందని, దొరల పెత్తనాన్ని పారదోలేందుకు ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులు కావాలని అన్నారు. నియోజక వర్గ ప్రజలు ఆలోచించి బిసి మహిళగా తనను గెలిపిస్తే మచ్చలేని నాయకురాలిగా పని చేస్తానని తెలిపారు.

## మత్స్య పారిశ్రామిక సంఘం మండల అధ్యక్షులుగా ఇరవేణి రాజు

**- సంఘం అభివృద్ధికి కృషి చేస్తా**

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం మండల కమిటి యువజన సంఘం మండల కమిటీలను మత్స్య పారిశ్రామిక సంఘం జిల్లా డైరెక్టర్ రాయిల్ల కమీటీలను వేశారు. ఈ సందర్భంగా రాజేశం మాట్లాడుతూ... మత్స్య పారిశ్రామిక పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కొలిపాక నర్సయ్య ఆదేశాల మేరకు వివిధ గ్రామాల అధ్యక్షులు కార్యదర్శులు డైరెక్టర్ల సమక్షంలో ఈ కమీటీలను వేశామని వారన్నారు. నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులుగా నాంసానిపల్లి గ్రామానికి చెందిన ఈరవేణి రాజు, ఉపాధ్యక్షులుగా చిట్ల శ్రీనివాస్, కార్యదర్శిగా శనవేని మొండయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డైరెక్టర్లు పెండం రాములు, పిట్టల అంజయ్య, కనుకుంట్ల సాయిలు, ఐలవేల రాజయ్య, పిట్టల కొమురయ్య, నేదురు రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకోగా యూత్ మండల కమిటి అధ్యక్షులుగా అంకం శివ కుమార్, ఉపాధ్యక్షులుగా తూడి సంపత్, కార్యదర్శిగా ఇరవేనా శ్రీకాంత్, చొప్పరి సంపత్, చిట్టి సతీష్, పసిడ్ల స్వామి, చిట్టి గణేష్, జక్కుల రవి, కనుకుంట్ల కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మత్స్య పారిశ్రామిక సంఘం మండల అధ్యక్షులు రాజు మాట్లాడుతూ... ఓదెల మండలంలో మత్స్యపారిశ్రామిక సంఘాన్ని అభివృద్ధి బాటలో ముందుకు తీసుకువెళ్తానని సంఘం అభివృద్ధి కి నా వంతు కృషి చేస్తానని అదే విధంగా నా ఎన్నికకు సహకరించిన అందరికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓదెల సంఘం అధ్యక్షులు మంద కొమురయ్య, తీగల సదానందం, తూడి మధులయ్య, ఇరవేణి పైడి, పసేడ్ల సతీష్, జక్కుల మల్లయ్య, తదితర సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

## కెటిఆర్ గెలుపుకు జడ్పీటీసీ ఇంటింటా ప్రచారం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



అభివృద్ధి ప్రధాత మంత్రి కెటిఆర్‌ను భారి మెజార్టీతో గెలిపించాలని కోరుతూ గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామంలో బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ కొలుముల అంజమ్మలతో పాటు పలువురు నాయకులు గ్రామంలో బీడీలు చుడుతున్న మహిళల వద్దకు వెళ్లి మంత్రి కెటిఆర్‌కు ఓటేయ్యాలని అభ్యర్థించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ మళ్లీ అధికారంలోకి రాగానే చేపట్టే నూతన పథకాల మేనిఫెస్టోను ప్రజలకు అవగాహన కల్పిస్తు మేనిఫెస్టోను ఇంటింటా అందచేశారు. నియోజకవర్గంలోని గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ప్రతీ ఒక్కరు కారు గుర్తుకు ఓటేసి కెటిఆర్‌ను అత్యధిక భారి మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఎర్రం అంజిరెడ్డి బీఆర్ఎస్ నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్ధులకు అండగా యూత్ ఫర్ సేవా స్వచ్ఛంద సంస్థ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



విద్యార్ధులకు అండగా గంభీరావుపేట మండలం దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్ధులకు యూత్ ఫర్ సేవా స్వచ్ఛంద సంస్థ కరీంనగర్ వారి సహకారంతో పదివేల విలువైన వస్తువులు బుధవారం విద్యార్ధులకు అందచేశారు. విద్యార్ధులకు సంబంధించిన పఠనము, లేఖన సామాగ్రితో పాటు నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్‌షిప్, స్టడీ మెటీరియల్, స్కూల్ బ్యాగులు, ఇంగ్లీషు డిక్షనరీలు రాతపుస్తకాలు తదితర సామాగ్రిని గ్రామ సర్పంచ్ సిరిగిరి లక్ష్మి, ఎస్ఎంసీ ఛైర్మన్ చంద్రమౌళి చేతుల మీదుగా విద్యార్ధులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చింతపల్లి వెంకటేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు బోయన్నగారి నారాయణ, సంపత్‌కుమార్, మారేపల్లి రాజు, శ్రీధర్, గోల్కొండ శ్రీధర్, పాశం భాస్కర్, అరవీణ, పద్మలతో పాటు విద్యార్ధులు పాల్గొన్నారు. విద్యార్ధులకు అండగా నిలిచిన యూత్ ఫర్ సేవా స్వచ్ఛంద సంస్థ నిర్వాకులకు పాఠశాల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్టీపీసీలో కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి వెంగళబాపు ఆధ్వర్యంలటో బిఆర్ఎస్ పార్టీ రామగుండం నియోజక వర్గ సమన్వయ కమిటీ సభ్యులు, ఎన్టీపీసీ పద్మ శాలి సంఘం సెక్రటరీ అనుము భద్రయ్య గురుస్వామి, ఎన్టీపీసీ పద్మ శాలి సంఘం కోశాధికారి బండి ప్రభాకర్ కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పార్టీ కండువా కపి ్ప పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలని కోరారు.

## గడప గడపకు బిఆర్ఎస్ నేతల ప్రచారం

- కెటిఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపిద్దాం
- ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పెద్దూరు తిరుపతి

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఐదో వార్డులో బిఆర్ఎస్ నేతలు గడప గడప తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పెద్దూరి తిరుపతి మాట్లాడుతూ సిరిసిల్లను అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న కెటిఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపిద్దామని అన్నారు. బిఆర్ఎస్ పార్టీతోనే పేద వర్గాల ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పడగల మానస, ఎంపిటిసి కోడి అంతయ్య, ఉప సర్పంచ్ పెద్దూరి తిరుపతి, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగు మామిడి వెంకట రమణారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు బండి జగన్, కందుకూరి రామా గౌడ్, జగత్, కనకరాజు, నేరెళ్ల అనిల్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## రామన్నపల్లెలో బిఆర్ఎస్ నేతల ఎన్నికల ప్రచారం

- వేణుగోపాల స్వామి ఆలయంలో కెటిఆర్‌కు లక్షకు పైగా మెజారిటీ రావాలని ప్రత్యేక పూజలు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలం రామన్నపల్లె గ్రామంలో బిఆర్ఎస్ నేతలు వేణుగోపాల స్వామి ఆలయంలో కెటిఆర్‌కు లక్షకు పైగా మెజారిటీ రావాలని ప్రత్యేక పూజలు చేసి, ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి పుర్మాని మంజూల, ఎంపిపి పడగల మానసలు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించాలని అన్నారు. కెటిఆర్‌కు లక్షకు పైగా మెజారిటీ వచ్చేలా కార్యకర్తలు, ప్రజలు కృషి చేయాలని అన్నారు. అనంతరం గ్రామంలో నూతనంగా వచ్చినటువంటి డబుల్ బెడ్ రూం కాలనీవారు బిఆర్ఎస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలుపుతూ, కెటిఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పూర్మని మంజూల లింగారెడ్డి, ఎంపిపి పడగల మానస రాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుసపల్లి సరస్వతీ, సర్పంచ్ ఆత్మకురి రంగయ్య, మాజీ జడ్పిటిసి కోడి అంతయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరల భాస్కర్ యాదవ్, ఫ్యాక్స్ డైరెక్టర్ ప్రమీల, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న చేరికలు

- కండువాలు కప్పి ఆహ్వానించిన ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామానికి చెందిన బిజెపి, బిఆర్ఎస్ నాయకులు వేములవాడ కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్ సమక్షం లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్, బిజెపి పార్టీల వల్ల విసుగు చెంది ఆ పార్టీకి రాజీనామా చేశామని అన్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చి 10సంవత్సరాల అయిన అభివృద్ధి లో ఎటు వంటి మార్పు లేదని అన్నారు. వేములవాడ నియోజక వర్గ ప్రజలు ఒక్కసారి ఆలోచించి, మన బిసి బిడ్డ అయిన ఆది శ్రీనివాస్‌కు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. వేములవాడ ఎమ్మెల్యేగా ఆది శ్రీనివాస్‌ను గెలిపించుకొని వేములవాడను అభివృద్ధి పథంలో నడిపిస్తామని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

- మోసపూరిత బిఆర్ఎస్‌ను ఓడగొట్టాలి
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డి

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు జలగం ప్రవీణ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డి సమక్షంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలో సుమారు 100 మంది చేరారు. పార్టీలో చేరిన వారిలో బిఆర్ఎస్ నుంచి మాజీ ఎఎంసి చైర్మన్ లింగం రాణితోపాటు బిఆర్ఎస్, బిఎస్‌పి నేతలు ఉన్నారు. ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ దశాబ్ద కాలంగా అనేక హామీలు ఇచ్చి నిరుపేదల సంక్షేమాన్ని మరిచి ఏ ఒక్క పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయకుండా మోసపూరితంగా వ్యవహరిస్తున్న బిఆర్ఎస్‌కు ప్రజలు బుద్ధి చెప్పాలని అన్నారు. మంత్రి కెటిఆర్ గ్రామాల్లో ఏ ఒక్క పనిని పూర్తిగా చేయలేదని అన్నారు. రైతులకు గతంలో లభించే ఏ ఒక్క సబ్సిడీ బిఆర్ఎస్ ప్రభుత్వం అందజేయడం లేదని మండిపడ్డారు. రైతు బంధు పేరుతో పేద రైతులకు అన్యాయం చేసి, పెద్ద రైతులకు ప్రభుత్వ ధనాన్ని దోచి పెడుతున్నారని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటేసి తనను అసెంబ్లీకి పంపాలనిప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్, భూపతి, సుద్దాల శ్రీనివాస్, లక్ష్మిరాజం, శ్రీకాంత్, మునిగల రాజు, భరత్, పరుశ రాములు, హారిక, సరిత, భాగ్య, శంకర్, లక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## బిఆర్ఎస్‌లో భారీగా చేరికలు

- చల్మెడ సమక్షంలో 100 మంది రుద్రవరం మహిళలు, యువకుల బిఆర్ఎస్‌లోకి

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం ఆర్అండ్ఆర్ కాలనీకి చెందిన మహిళలు, యువకులు సుమారు 100 మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహ రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బుధవారం వేములవాడ పట్టణంలోని చల్మెడ నివాసంలో ఏర్పాటు చేసిన ఓ కార్య క్రమంలో పొన్నాల రాజు ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వీరికి లక్ష్మి నర్సింహ రావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్ ఊరడి రాంరెడ్డి, సెస్ డైరెక్టర్ హరిచరణ్ రావు, నాయ కులు మెడికల్ రాజిరెడ్డి, కాసర్ల అరుణ్, తాడెం లచ్చయ్య, కూతురు బక్కయ్య, గోనే నాగరాజు, గుండెల్లి సాయి, విశాల్, నవీన్, అజయ్ తదితరులున్నారు.

## కమలాన్ని వీడి కారెక్కిన కౌన్సెలర్

- కండువా కప్పి ఆహ్వానించిన చల్మెడ

వేములవాడ, ప్రభాతవార్త.



ఎన్నికలు సమీపిస్తున్న వేళ వేములవాడలో బిజెపి పార్టీకి దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. మంగళవారం బిజెపి కౌన్సెలర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ముప్పిడి సునంద శ్రీనివాస్ పార్టీని వీడి బిఆర్ఎస్‌లో చేరగా, బుధవారం వేములవాడ విలీన గ్రామమైన కోనాయపల్లి 13వ వార్డు బిజెపి కౌన్సెలర్ గడ్డ మీది లావణ్య శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నర్సింహ రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కోనాయపల్లిలోని కౌన్సెలర్ నివాసంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దుర్మట్ల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వీరికి లక్ష్మినర్సింహ రావు కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సెలర్ ముప్పిడి సునంద శ్రీనివాస్, సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి, గజానంద రావు, ఆర్‌సి రావు, రామతీర్థపు రాజు, రాజేశం, గోపు బాలరాజు, ఈర్లపల్లి రాజు తదితరులున్నారు.

# వేములవాడ వార్త

## ఎల్లో రంగు దుస్తులతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన చిన్నారులు

- జ్ఞానదీప్ పాఠశాలలో ఘనంగా ఎల్లో డే వేడుకలు

ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.



ఎల్లారెడ్డి మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామంలోని జ్ఞానదీప్ హైస్కూల్ లో ఎల్లో డే వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు ఎల్లో రంగు దుస్తులతో వేడుకలను ఘనంగానిర్వహించారు. ఎల్లో రంగు దుస్తులతో చిన్నారి విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. విద్యార్థులు ఆట పాటలతో, నృత్యాలతో సంబురాలు జరిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం.లక్ష్మినారాయణ, ప్రిన్సిపాల్ రిన్సీ జార్జ్, ఎఓ పద్మావతి, ఉపాధ్యా యులు ఎం.అనిత, జి.లహరి, బి.రజిత, సిహెచ్.భావన, ఎం.ఉమ, పి.మౌనిక, ఎం.సంధ్య, సిహెచ్.వెంకటలక్ష్మి, పి.నిఖిత, యు.నిష, జి.జ్యోతి, కె.అరుణ్ కుమార్‌లు పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## కస్బే కట్కూర్‌లో బిఆర్ఎస్ నేతల ప్రచారం

కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లకు విజ్ఞప్తి

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలం కస్బే కట్కూర్ గ్రామంలో బిఆర్ఎస్ నేతలు బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు వేణుగోపాల్ రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించి, మంత్రి కెటిఆర్ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకట్ రావు, రాజేశ్వర రావు, సందీప్ రావు, కార్యకర్తలు తదితరులున్నారు.

## కారు గుర్తుకు ఓటు వేసి కెటిఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపిద్దాం

- ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్ మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి కెటిఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపిద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి తిరుగులేదని, మళ్లీ అధికారం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాసు, సర్పంచ్ గనప శివ జ్యోతి, ఎంపిటిసి స్వప్న లింగం, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మదన్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు నక్క రవి, నాయకులు కిష్టారెడ్డి, భాస్కర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్‌ను నమ్ముకుంటే బిసిలు అధోగతి పాలవుతారు

## అశీర్వాద సభలో కెసిఆర్ మాటలన్ని భూటకాలే

మంథని - ప్రభాతవార్త



బిఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రి కెసిఆర్ బిసిలకు చేసింది ఏమిలేదని బిసిలు బిఆర్ఎస్ పార్టీని నమ్ముకుంటే ఆధోగతి పాలుకాక తప్పదని అదేవిధంగా మంథనిలో జరిగి అశీర్వాద సభలో ముఖ్యమంత్రి కెసిఆర్ మాటలన్ని భూటకాలని మంథని మండల కాంగ్రెస్‌అధ్యక్షుడు అయిలి ప్రసాద్, ఎంపిపి కొండ శంకర్ అన్నారు. బుదవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ముఖ్యమంత్రి గత 5 సంవత్సరాల క్రితం వచ్చి ఎన్నికల సభలో మాటా్లడిన మాటలను మంథని ప్రజలు గుర్తు చేసుకోవాలన్నారు. మంథని నియోజకవర్గమునకు రూ500కోట్లు కేటాయించి మంథనిలో రెండు రోజులుఉండి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి అభివృద్ధి పనులు పూర్తిచేస్తానని చెప్పాడని ఎందుకు మంథనికి రాలేదన్నారు. మళ్లీ ఎన్నికల సమయంలో వచ్చి రూ.1000కోట్లు ఇచ్చి మంథనిలో ఒక రోజు ఉంటానని చెపితే ఈ ప్రాంత ప్రజలు నమ్మేపరిస్థితిలో లేరన్నారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ఎంతమంది బిసిలకు టికెట్లు ఇచి ్చందన్నారు. బిఆర్ఎస్ పార్టీలో బిసి ముదిరాజ్‌సామాజిక వర్గానికి చెందిన నాయకుడు ఈటల రాజందర్ ఎదిగితే అతనిని అణిచివేసి పార్టీనుండి గెంటివేసిన విషయాన్ని బిసిలు మరిచిపోలేదన్నారు. ముఖ్యమంత్రి హోదాలో ఉండి మంథని ప్రజలకు అబద్దాలు చెప్పటం ఎంత వరకు సమంజసమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గాలివీస్తుందని ఈసారి బిఆర్ఎస్ పార్టీ ఓటమి పాలు కాకతప్పదన్నారు. మంథని నియోజకవర్గంలోని ప్రజలు కాళేశ్వరం ప్రాజెక్టు మూలంగా ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారని పంటలుముంపుకు గురవుతున్నాయని వీటిగురించి ప్రభుత్వం ఏనాడు పట్టించుకోవటం లేదన్నారు. మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలతో మంథని ప్రాంతానికి చెందిన వేలాది ఎకరా పంటపొలాలు ముంపునకు గురవుతున్నాయని వీటి గురించి ముఖ్యమంత్రి ఎందుకు మాట్లాడలేదన్నారు. బిఆర్ఎస్ నాయకులు మానేరు గోదావరినది ఇసుక దందాలతో కోట్లు గడడిస్తున్నారని ఈ ప్రాంతంలోని రోడ్లు గుంతల మయం అవుతున్నా పట్టించుకోవటం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలోనే రైతులకు ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత ఉందన్నారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార బిఆర్ఎస్ పార్టీఎన్ని జిమ్మిక్కులు చేసినా కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు అధిక మోజార్టీతో విజయం సాధించటం ఖాయమన్నారు. ఈ సమావేశంలో మంథని వైస్ ఎంపిపి స్వరూప్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మేదరబోయిన పర్వతాలు యాదవ్, ఎసీ్స సెల్ డివిజన్ అద్యక్షుడు మంథని సత్యం, ఎంపిటిసి గుమ్మడి సత్యవతి రాజయ్య, బిసిసెల్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆజీంఖాన్, పర్శవేన మోహన్ యాదవ్, సురేష్, కడారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి పాటు పడుతున్న చందర్‌ను గెలిపించండి

## బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి మూల విజయారెడ్డి

పాలకుర్తి, ప్రభాతవార్త.

ఎలాంటి స్వార్థం లేకుండా రామగుండం నియోజక వర్గ అభివృద్ధి కోసం అహర్నిషలు పాటు పడుతూ ప్రజల సంక్షేమమే తన కర్తవ్యంగా భావించి ముందుకు సాగుతున్న కోరుకంటి చందర్‌ను మరోసారి భారీ మెజారిటీతో గెలిపించాలని బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి మూల విజయారెడ్డి కోరారు. మండలంలోని బసంతనగర్ ప్రెస్‌భవన్‌లో ఆమె బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కోరుకంటి చందర్ విజయమ్మ ఫౌండేషన్‌తోడుగా నియోజక వర్గంలో, ఇటు పాలకుర్తి మండలంలో ఎంతో అభివృద్ధి చేశారని అన్నారు. చందర్‌ను మరోసారి గెలిపించినట్లయితే రామగుండం నియోజక వర్గం మరింత అభివృద్ధి బాట పడుతుందని ఆమె అన్నారు. ప్రతి ఇంటికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పలు సంక్షేమ పథకాలు చందర్ ద్వారా అందాయని ఆమె అన్నారు. కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణను మరింత ముందుకు తీసుకెళ్లాలంటే రాష్ట్రంలో కెసిఆర్, రామగుండంలో కోరుకంటి చందర్‌ను ప్రజలు ఎన్నుకోవాలని మూల విజయారెడ్డి అభిప్రాయ పడ్డారు. కొంత మంది అధికార దాహంతో ఎదురు




చూస్తున్నారని, వారి మాటలను పట్టించుకోకుండా చందర్‌ను గెలిపించాలని ఆమె కోరారు. ఈ విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు ఇంజపురి నవీన్, పాలకుర్తి ఎంపిపి వ్యాళ్ల అనసూయ రాంరెడ్డి, పుట్నూర్ సర్పంచ్ రావుల శారద సాగర్, గుడిపల్లి సర్పంచ్ కొప్పు పుష్పలత రాజేశం, జిడినగర్ ఎంపిటిసి బండారి శ్రావణి కిరణ్ ఇతర టిఆర్ఎస్ నాయకులు కనకరాజు, పాలకుర్తి కో ఆప్షన్ మెంబర్ సర్వర్ పాషా తదితరులున్నారు.

# చల్మెడకు మద్ధతు తెలిపిన వేములవాడ పట్టణ నాయిబ్రాహ్మణ సోదరులు

వేములవాడ, ప్రభాతవార్త.



నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో తమ సంపూర్ణ మద్ధతును బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మినర్సింహ రావుకే ఉంటుందని వేములవాడ పట్టణానికి చెందిన నాయీబ్రాహ్మణ సోదరులు ప్రకటించారు. బుధవారం రాత్రి స్థానిక 22వ వార్డు కౌన్సెలర్ ఇప్పపూల అజయ్ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని చల్మెడ నివాసంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినిపల్లి వినోద్ కుమార్, లక్ష్మినర్సింహ రావులను కలిసి వారు పలు విషయాలపై చర్చించి, అనంతరం చల్మెడకే మద్ధతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సాగరం రాజు, ప్రధాన కార్యదర్శి జనగామ మల్లికార్జున్, సాగరం దేవదాస్‌లతోపాటు 100 మంది సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో మైదంబండ బిఆర్ఎస్ నాయకుల చేరికలు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం మైదంబండ గ్రామ బిఆర్ఎస్ వార్డు సభ్యుల రేకుంట్ల దివ్య రాణి, తెరాసా గ్రామ శాఖ ఉపాధ్యక్షులు రాజు, నాయకులు ఎర్రం సతీష్, పందుల ప్రసాద్‌లు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బియ్యాని శివ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో బుధవారం చేరారు. ఎఐసిసి కార్యదర్శి, కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ చైర్మన్, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్‌బాబు సమక్షంలో వారు కాంగ్రెస్‌లో చేరగా, వారికి శ్రీధర్‌బాబు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయాలని వారికి ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, మైదంబండ గ్రామ శాఖ అధ్యక్షులు బూడిద శ్రీనివాస్, బిసి సెల్ అధ్యక్షులు ఎర్రం సంతోష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గసిగంటి సాగర్, బియ్యాని ఎల్లం, బియ్యాన్ని రాజబాబు, కలవేన శంకర్, బియ్యని రాజేందర్ తదితరులున్నారు.

# ధర్మపురి వార్త

## మంథని అసెంబ్లీ స్థానానికి 7నామినేషన్లు దాఖలు

మంథని - ప్రభాతవార్త

మంథని అసెంబ్లీ నియోజకవర్గానికి బుధవారం నాటికి 7 నామినేషన్లు దాఖలు అయ్యాయని ఎన్నికల రిటర్నింగ్ అధికారి హనుమ నాయక్ తెలిపారు. ఇంతవరకు నామినేషన్లు దాఖలు చేసిన వారిలో దుద్దిళ్ల శ్రీధర్‌బాబు (కాంగ్రెస్), చందుపట ్ల సునీల్‌రెడ్డి ( బిజెపి ), అరికిల్ల రామకృష్ణ (స ్వతం త్ర), చల్లా సుజాత (బిఎస్‌పి), చల్లా నారాయణరెడ్డి (బిఎస్‌పి), పుట్ట మదూకర్ (బిఆర్ఎస్), చిట్యాల శ్రీనివాస్ ( దర్మ సమాజ్ పార్టీ) నుండి నామినేషన్ దాఖలు చేశారు. వీరిలో శ్రీధర్‌బాబు రెండు సెట్లు నామినేషన్లు, చల్లా నారాయణరెడ్డి రెండు సెట్లు నామినేషన్లు దాఖలు చేశారని ఆయన తెలిపారు.

## బిసి బిడ్డను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలి

మంథని - ప్రభాతవార్త



మంథని నియోజకవర్గం నుండి బిసి బిడ్డ పుట్ట మధును ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని బహుజన్ సేవా వర్కింగ్ ప్రసిడెంట్ వాసుకే యాదవ్, బిసి సంఘాల జెఏసి అధ్యక్షుడు పిల్లి శేఖర్ అన్నారు. బుధవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా బహుజన వాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే క్రమంలో మంథనిలో బహుజన వాదాన్ని ముందుకు తీసుకెలుతున్న బిసి నాయకుడు పుట్ట మదుకు తమ మద్దతు తెలుపుతున్నామని అన్నారు. మంథని ఎక్కువ శాతం బిసి జనాబా ఉందని బిసిలు అందరు పుట్ట మదుకు మద్దతు తెలుపాలన్నారు. రాష్ట్రంలో ముఖ్యమ ంత్రి కెసిఆర్ బిసిలకు ఎక్కడ టికెట్ ఇచ్చినా వారందరిక తమ మద్దతు ఇస్తుందన్నారు. ఈ సమావేశంలో బహుజనసేనసభ్యుడు ప్రసాద్‌గౌడ్, పెద్దపల్లి మదూకర్, శేఖర్ సమ్మన్న, జక్కుల సతీష్, రెడ్డి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్ధి శ్రీదర్‌బాబు రెండోసెట్ నామినేషన్ ధాఖలు

మంథని - ప్రభాతవార్త

మంథని నియోజకర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా దుద్దిళ్ల శ్రీ/ధర్‌బాబు బధవారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఆయన తన రెండవ సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈమేరకు ఆయన తరుఫున ఎన్నికల సీనియర్ న్యాయవాది ముస్కుల సహేందర్‌రెడ్డి, వైస్ ఎంపిపి స్వరూప్‌రెడ్డితో పాటు మరో ఇద్దరు రిటర్నింగ్ అధికారి హనుమ నాయక్‌కు ఆయన నామినేషన్ పత్రాలు అందించారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన యూనివర్సల్ విద్యార్థులు

పాలకుర్తి, ప్రభాతవార్త.

మండలంలోని జిడినగర్ యూనివర్సల్ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయి బేస్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల గోదావరిఖనిలో జరిగిన పాఠశాల స్థాయి పోటీల్లో వీరు అర్హత సాధించి ఈ నెల 9న మెదక్ జిల్లా మనోహరబాద్‌లో జరిగే పోటీలకు అర్హత సాధించారు. పదవ తరగతి చదువుతున్న ఎండి.అల్మాజ్, ఎస్.మణికంఠ ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ మహ్మద్ ఇస్మాయిల్ తెలిపారు.

# మంథని వార్త

# అభివృద్ధి సంక్షేమం ప్రధాన ఏజెండాగా ముందుకు వెలుతా

## బిసి బిడ్డగా నాలుగోసారి ఎన్నికల్లో పోటీ చేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు

మంథని - ప్రభాతవార్త



మంథని నియోజకవర్గం అభివృద్ధి సంక్షేమమే ప్రధాన ఏజెండాగా ముందుకు వెలుతానని నియోజకవర్గ ప్రజలందరు కుటుంబ సభ్యులుగా భావించి వారికి అండగా ఉంటానని బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు అన్నారు. బుధవారం మంథని అసెంబ్లీ స్థానానికి బిఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఆయన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆశీస్సులతో తాను మూడోసారి బిఆర్ఎస్ అభ్యర్తిగా ఎన్నికల బరిలో నిలిచానని అదేవిధంగా బిసి బిడ్డగా నాలుగోసారి మంథనిలో నామినేషన్ వేస్తున్నానని ఆయన అన్నారు. మంథని నియోజకవర్గం అభివృద్ధి పరుగులు పెట్టాలంటే రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని ఆయన అన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమంతోపాటు తన తల్లి పేరుతో ఏర్పాటుచేసిన ట్రస్టుద్వార అనేక సేవాకార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఈ ఎన్నికల్లో అభివృద్ధి సంక్షేమమే పద్రాన ఎజెండా అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రాగానే పెన్సన్ పెంపుతోపాటు,సౌభాగ్యలక్షి ్ర ద్వార రూ.3వేలు అందిస్తుందన్నారు. మంథని ప్రాంత పేదవిద్యార్థులకు హైదరాబాద్‌లో ఉచిత హస్టల్ సౌకర్యంఏర్పాటు చేస్తామన్నారు. అదేవిదంగా పేదిండి ఆడబిడ్డలకు ఉచితంగా సామూహిక వివాహాలు చేయాస్తానని తెలిపారు. మంథనిలో పుట్టిన వారికే ఈ ప్రాంత అభివృద్ధిపైన ప్రేమ ఉంటుందన్నారు. మంథనిలో జరిగిని కెసిఆర్ సభను నియోజకవర్గంలోని ప్రజలు సమిష్గిగా తరలివచ్చి విజయం వంతం చేశారని సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, భూపాలపల్లి జడ్పీ చైర్మన్ శ్రీహర్షిణితో పాటు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మంథని ప్రాంతానికి బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు చేసిన అభివృద్ధ శూన్యం

## బిజెపి అధ్యర్థి సునీల్‌రెడ్డి

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని నియోజకవర్గానికి బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు చేసిన అభివృద్ధి ఏమిలేదని ఈ ఎన్నికల్లో రెండు పార్టీలకు ప్రత్యామ్నాయంగా బిజెపి పార్టీకి ప్రజలు పట్టం కడుతారని బిజెపి అభ్యర్థి చందుపట్ల సునీల్‌రెడ్డి అన్నారు. బుధవారం మంథని పట్టణంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మద్యప్రదేశ్ ఇంఛార్జీ పొల్సాని మురలీధర్‌రావు, కర్నాటక ఎమ్మెల్సీలు కేశవ్ ప్రసాద్, శశీల్‌జీ నామోషీతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని ప్రాంతానికి అధికార ప్రతిపక్ష పార్టీలు చేసింది ఏమిలేదని బిజెపి పార్టీకి ప్రజలు మద్దతు తెలుపుతున్నారని ఆయన అన్నారు. బిజెపి పార్టీని నమ్ముకున్న ప్రజలకు మేలు జరుగుతుదన్నారు. మంథని ప్రాంతానికి ఒక కారొ్పరేట్ ఆసుపత్రి కాని మెడికల్ కళాశాల తీసుకరాలేని నాయకులకు ఈసారి ప్రజలు తగిన విధంగా బుద్ధిచెపుతారన్నారు. బిఆర్ఎస్ పథకాలు కేవలం కార్యకర్తలకు మాత్రమే అందుతున్నాయని ప్రజలు చేరుతలేవన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి, జిల్లా అద్యక్షుడు రావుల రాజేందర్, మంథని ప్రబరి అనిల్‌రెడ్డి, పెద్దపల్లి పార్లమెంటు కోకన్వీనర్ వెంకటేశ్‌గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ మల్కా మోహన్‌రావు, కోకన్వీనర్ నాంపల్లి రమేష్, జిల్లా అధికార ప్రతినిధి పోతరవేన క్రాంతికుమార్, ఖ్యాతం వెంకటరమణ, వీరబోయిన రాజేందర్, ఉడుముల విజయరెడ్డి, ములమూరి శ్రీనివాస్, మీడియా కోఆర్డినేటర్ బోయిని నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రచ్చపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం

మంథని రూరల్ - ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను మండలంలోని రచ్చపల్లి గ్రామంలో బుధవారం కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రజలు అవగాహన కల్పించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ నాయకులు రచ్చపల్లి గ్రామంలో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహాలక్ష్మి పథకం ద్వార రూ. 2,500, గ్యాస్ ధర రూ.500, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో పలు సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు. విద్యార్థులు విద్యాభరోసా కార్డు అందించటం జరుగుతుందని రైతులతో పాటు కౌలు రైతుకు కూడ రైతుబంధు అందించటం జరుగుతుందన్నారు. మంథని నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీధర్‌బాబుకు అదిక మోజార్టీ వచ్చే విధంగా రచ్చపల్లి గ్రామంలోని ప్రజలు సహకరించాలని ప్రభుత్వం వచ్చిన వెంటనే అభివృద్ధి సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జనగామ నర్సింగరావు, మాజీ సర్పంచ్ రత్నదీప నర్సింగరావు, మంథని కౌన్సిలర్ పెండ్రు రమ సురేష్‌రెడ్డి, మాజీ ఎఎంసి చైర్మన్ ఆజీంఖాన్, మాజీ ఎంపిటిసిలు పర్వతాలు యాదవ్, కుడుదుల వెంకన్న, నారాయణతో పాటు మహిళలు పాల్గొన్నారు.

# అండర్ 17 కబడ్డీలో పాఠశాల విద్యార్థుల ప్రతిభ

మంథని - ప్రభాతవార్త



మంథని స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 17 కబడ్డీ పోటీలో పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనభర్చారు. బుధవారం మంథని పట్టణంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల (బాలురు)లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆవ్వర్యంలో అండర్ 17 కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ప్రిన్సిపాల్ వెంకట్రామిరెడ్డి ప్రారంభించారు పోటీల్లో బాలుర విభాగంలో మంథని జోన్ ప్రథమ, సుల్తానాబాద్ జోన్ ద్వితీయ, బాలికల విభాగంలో మంథని జోన్ ప్రథమ, రామగుండం జోన్ ద్వితీయ బహుమతులు కైవసం చేసుకున్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వెంకట్రామిరెడ్డి, పెద్దపల్లి డివైఎస్‌వో సురేష్,ఎస్జీఎఫ్ కార్యదర్శి కొమరోజు శ్రీనివాస్, పేటా సెక్రటరీ సురేందర్, రాష్ట్ర బాధ్యులు శోభ, కళాశాల పిడి ప్రసాద్, పిఈటి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అభ్యర్థిగా పుట్ట మధు నామినేషన్ దాఖలు

మంథని - ప్రభాతవార్త




మంథని అసెంబ్లీ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థిగా పుట్ట మధు బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి కారా ్యలయంలో ఆయన రిటర్నింగ్ అధికారి హనుమ నాయక్‌కు నామినేషన్ పత్రాలు అందించారు. బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మదుతోపాటు ఆయన నామినేషన్‌ను ప్రతిపాదించిన వారు మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, మాదాడి శ్రీనివార్‌రెడ్డి, భూపాలపల్లి జడీ్ప చైర్మన్ జక్కు శ్రీహర్షిణి, శశికాంత్ కాచేలు ఉన్నారు.

# బిఎస్‌పి అభ్యర్థిగా చల్లా నారాయణరెడ్డి నామినేషన్ దాఖలు

మంథని - ప్రభాతవార్త



మంథని నియోజకర్గం బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్‌పి) అభ్యర్థిగా చల్లా నారాయణరెడ్డి బధవారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఆయన తన రెండవ సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈమేరకు ఆయన ఎన్నికల రిటర్నింగ్ అధికారి హనుమ నాయక్‌కు ఆయన నామినేషన్ పత్రాలు అందించారు.

# మంథనిలో ఘనంగా గోదావరి హారతి

మంథని - ప్రభాతవార్త



మంథని పవిత్ర గోదావరి తీరంలో బుధవారం గోదావరి హారతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా గోదావరి హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅథితిగా హజరైన ఉత్సవ కమిటి వ్యవస్థాపక అధ్యక్షుడు మురలీధర్‌రావు తొలుత గోదావరినదికి ప్రతే ్యక పూజలు నిర్వహించి వేద మంత్రోచ్చారణల మద్య గోదావరినదికి హారతి ఇచ్చారు. తీరంలోని గౌతమేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా మహిళలు లలిత సహస్రపారాయణం ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి కన్వీనర్ లింగంపల్లి వీరగోపాల్, విశ్వహిందు పరిషత్తు అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్,నాయకులు సంతోష్‌రావు,భోగోజు శ్రీనివాస్, నాంపల్లి రమేష్, మీడియ కోఆర్డినేటర్ బోయిని నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవలో ఉన్నవారిని అసత్య కేసులతో అడ్డుకోలేరు

**- నామినేషన్ వేసిన బీఆర్ఎస్ అభ్యర్థి గంగుల**

**- ప్రజల ఆశీస్సులతో అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధిస్తా**

**- మంత్రి గంగుల కమలాకర్**





**కరీంనగర్ ప్రభాతవార్త:** ప్రజా క్షేత్రంలో, సేవలో నిత్యం ఉండే వారిని అసత్యమైన కేసులతో అడ్డుకోలేరని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ ప్రజల ఆశీర్వాదంతో గెలిచానని మంత్రి గంగుల తెలిపారు. బుధవారం కరీంనగర్ కలెక్టరేట్‌లోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో కరీంనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసినట్లు గంగుల తెలియజేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ కలెక్టరేట్, తెలంగాణ చౌక్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. తనపై ప్రతిపక్షాలు చేసిన కుట్రలు వీగిపోయాయని, ప్రజల ఆశీర్వాదంతో నామినేషన్ వేసిన రోజే హైకోర్టు తీర్పు రావడం ఆనందంగా ఉందన్నారు. 2018 ఎన్నికల వ్యయం పెరిగిందని, అప్పటి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ వేసిన కేసును బుధవారం హైకోర్టు కొట్టి వేసిందన్నారు. గతంలో బండి సంజయ్ వేసిన కేసులోనూ హైకోర్టు అతనికి జరిమానా విధించి మొట్టికాయలు వేసిన కోసం పనిచేస్తున్న తనను కరీంనగర్ ప్రజలు ఇప్పటికే వరుసగా ఐదుసార్లు గెలిపించారని, కౌన్సిలర్‌గా, కార్పొరేటర్‌గా, మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలవడం వెనక ప్రజలతో తనకున్న సాన్నిహిత్యమే కారణమన్నారు. నా గెలుపును సహించలేని ప్రతిపక్షాలు కుట్రలతో కేసులు వేసినప్పటికీ, ఆన్యం తన పక్షాన ఉంది కాబట్టే కేసులు కొట్టివేశారు అని స్పష్టం చేశారు. ఎన్నికల వ్యయమైన, మరేదైనా న్యాయాన్ని, చట్టాల్ని అత్యంత గౌరవించే వ్యక్తిగా ఎల్లప్పుడూ పాటిస్తానన్నారు. హైకోర్టు తీర్పుతోనైనా ప్రతిపక్షాలు వారి బుద్ధి మార్చుకొని ప్రజాక్షేత్రంలో ప్రజల మన్నన సంపాదించుకోవాలని హితవుపలికారు. అసెంబ్లీ ఎన్నికల్లోను ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన సంక్షేమ అభివృద్ధి పథకాలే బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. నా జీవిత కాలం ఉన్నంత వరకు కరీంనగర్ నియోజకవర్గం అభివృద్ధి కోసం పనిచేస్తానని తెలిపారు. 5 ఏళ్ల కింద కరీంనగర్ నగరం ఎలా ఉంది, ఇప్పుడెలా ఉంది ఆలోచించాలన్నారు. కోట్ల రూపాయల నిధులను తెచ్చి అభివృద్ధి చెశాను అని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం రాక ముందు కరీంనగర్ అంటే చులకన భావం ఉండేదనీ వాక్యనించారు. పచ్చని తెలంగాణలో చిచ్చు పెట్టాలని మళ్ళీ ఆంధ్ర నాయకులు ఏకం అవుతున్నారని తెలిపారు. కేసీఆర్‌ను ఓడించి హైదరాబాద్ సంపద దోచుకెళ్లాలని చూస్తున్నారని, తనను నమ్ముకున్న ప్రజలకు న్యాయం చేయాలని పని చేస్తునని చెప్పారు. 20 రోజులు నా కోసం పని చేస్తే ఐదేళ్లు మీ కోసం పని చేస్తామని ప్రకటించారు. విలువైన ఓటు వృధా చేస్తే కరీంనగర్ అభివృద్ధి 50 ఏళ్లు వెనక్కి పోతుందన్నారు. నాకు ఎన్ని పదవులు వచ్చిన ప్రజల కోసమే పని చేస్తానని వెల్లడించారు. ప్రజలందరూ కలిసి ఉంటేనే అభివృద్ధి కొనసాగుతుందన్నారు. ఒక్క ఓటు తప్పు జరిగితే పిల్లల భవిష్యత్ అంధకారంలోకి వెళ్లే ప్రమాదం ఉందన్నారు. ప్రజల ఆశీస్సులే నాకు కొండంత బలమన్నారు. కేసీఆర్ లేని తెలంగాణ ఊహించుకోలేమన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపిస్తే, ఐదేళ్లలో కరీంనగర్‌ను అద్భుత నగరాన్ని సృష్టిస్తానని అన్నారు. కరీంనగర్‌లో ప్రజా ప్రతినిధిగా విజయం సాధించడంలో డబల్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని ఆశ భావం వ్యక్తం చేశారు.

## నిర్ధేశిత షెడ్యూల్ ప్రకారం రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వచ్చేలా చర్యలు

**- అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో మిల్లర్లకు తరలించాలి**

**జూలపల్లి,ప్రభాతవార్త :** జూలపల్లి మండలాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ నిర్ధేశిత షెడ్యూల్ ప్రకారం రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వచ్చేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్,జూలపల్లి మండలం చీమలపేట గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో అవసరమైన మౌళిక వసతులను సరి చూసుకోవాలని,రైతులు నిర్ధేశిత షెడ్యూల్ ప్రకారం కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చేలా రూపొందంచిన ప్రణాళిక అమలు చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు నిమిత్తం అవసరమైన వాహనాలు అందుబాటులో ఉంచి సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి సంబంధిత మిల్లర్లకు కేటాయించాలని,రైస్ మిల్లు వద్ద ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కోత కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతుల నుండి కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని వెంటనే ఆన్ లైన్‌లో నమోదు చేసి ట్రక్ షీట్ జనరేట్ చేయాలని,అలాగే హమాలీల కొరత రాకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి,వ్యవసాయ,మార్కెటింగ్ శాఖ సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# దొంగతనం కేసులో ఇద్దరు నిందుతుల అరెస్ట్

**- 2.30వేల రుపాయలు,మోటర్ సైకిల్ స్వాధీనం**

**- జిల్లా పోలీస్ కార్యలయంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పి**

**సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త :** సిరిసిల్ల పట్టణంలో జరిగిన దొంగతనం కేసును పట్టణ పోలీస్‌లు చెదించారు.బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో దొంగతనం కేసు వివారలను జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ వెల్లడించారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ పట్టణంలోని యూనియన్ బ్యాంక్‌లో తన పెన్షన్ డబ్బులను వేయడానికి వెల్లి వోచర్లో 2,30వేల రుపాయలకి బదులు 2.50వేలు రాసి వేయమని చెప్పగా బ్యాంక్ వారు 20వేలు కావాలని చెప్పగా తన వెంట ఉన్న డబ్బులకు 20వేలు తీసుకరావడానికి నటరాజ్ థియోటర్ వద్ద కవ్వంపల్లి హరిష్, శాప అరవింద్ ఇద్దరు దోంగలు బైక్ పై వచ్చి డబ్బులు దోంగతనం చేశారు.సిలుముల శంకర్‌నారాయణ పిర్యాదు ను పట్టణ సిఐ ఉపేందర్ తీసుకొని రెండు గంటల వ్యవధిలో నిందుతులను అరెస్ట్ చేశారు.వారి నుండి 2.30వేల నగదుతో పాటు బైక్ స్వాధీనం చేసుకున్నారు టీం సిబ్బందిని



అకన్సర్,తిరుపతి, పుల్కం శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, గోపాల్ ,నాగరాజు, జిల్లా ఎస్పి టీంను అభినందించారు.ఈ సమావేశంలో డిఎస్పి ఉదయ్ రెడ్డి,సిఐ ఉపేందర్,శ్రీనివాస్, సిసిఎస్ సిఐ రవీందర్, పాల్గొన్నారు.

## లింగనిర్ధారణ జరిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- భవిత కేంద్రాల ద్వారా ఐఈఆర్పీ సేవలు అందించాలి**

**- గర్భాధారణపై ఖచ్చితమైన అవగాహనను కల్పించాలి**

**- ఆసుపత్రి సేవలు అద్భుతం - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్ ప్రభాతవార్త:** గర్భధారణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సంతానోత్పత్తి సమస్యలను అర్థం చేసుకోవడంపై తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మాతాశిశు ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాతా శిశు కేంద్రంలోని ఓపి రిజిస్ట్రేషన్ నుండి మొదలుకొని రెండవ అంతస్థులోని చిన్నపిల్లలకు అందిస్తున్న ఫిజియోథెరపి కేంద్రం వరకు ప్రతి విభాగాన్ని పరిశీలించి అక్కడ వారికి అందిస్తున్న వైద్య సేవలను గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఫిజియోథెరపి విభాగంలో చికిత్స కొరకు వచ్చిన పిల్లల పరిస్థితులు వారికి అందిస్తున్న చికిత్స గురించి అడిగి తెలుసుకుని ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ఇన్‌క్యూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్(ఐఈఆర్పీ) ద్వారా సేవలను అందించాలని సూచించారు. మాతృత్వం అనేది గొప్ప వరమని, స్త్రీకి మాతృత్వం సంభవించడం గొప్ప విషయమని, గర్భాదారణతో కుటుంబంలో నెలకొన్న సంతోషాలు గర్భవిచ్ఛిత్తి, వైకల్యంతో పుట్టే పిల్లల కారణంగా కోల్పోవడం, తద్వారా ఆ తల్లి మానసిక, ఇతర ఇబ్బందులకు గురికాకుండా, ఆ తల్లితండ్రులు మొదటి నుండే పుట్టబోయే బిడ్డ, తల్లి ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన ఎడం తదితర విషయాలపై ఖచ్చితమైన అవగాహనను కలిగి ఉండాల్సిన అవసరం ఉందని, అందుకు వైద్యులే వారికి కౌన్సిలింగ్ నిర్వహించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహనను కల్పించాలని సూచించారు. అంతకు ముందు ఓపి రిజిస్ట్రేషన్, నిర్వహిస్తున్న రిజిష్టర్లను, స్కానింగ్, నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, ఓపీలను పరిశీలించారు. జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి మాతాశిశు కేంద్రాలకు గర్భిణీలను తీసుకువచ్చే ముందు ఆయా పిహెచ్సి డాక్టర్ల రిఫరెన్స్‌లను కూడా నమోదు చేయాలని, తద్వారా కేసు వివరాలను త్వరగా తెలుసుకునే అవకాశాలు ఎక్కువగా ఉంటాయనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. జిల్లాలో ఎక్కడ లింగనిర్ధారణ జరగకుండా కట్టుదిట్టంగా వ్యవహరించాలని, ఎవరైన లింగనిర్ధారణకు పాల్పడినట్లు దృష్టికి వచ్చినట్లయితే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆసుపత్రిలోని ప్రతి విభాగాలన్ని పరిశీలించిన కలెక్టర్ ఆసుపత్రి నిర్వహణ, అందిస్తున్న వైద్య సేవలు చాలా బాగున్నాయని వైద్యాధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి లలితా దేవి, ఆసుపత్రి సూరింటెండెంట్ డాక్టర్ వీరరెడ్డి, డిసిహెచ్ కృష్ణ ప్రసాద్, ఆర్ఎంఓ జ్యోతి, ఆసుపత్రి డాక్టర్ అలీం తదితరులు పాల్గొన్నారు.

## నిర్ధేశిత షెడ్యూల్ ప్రకారం రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా చర్యలు

**- అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్**

**- కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** నిర్ధేశిత షెడ్యూల్ ప్రకారం రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని వచ్చేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ ఎలిగేడు, జూలపల్లి మండలం చీమలపేట గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో అవసరమైన మౌళిక వసతులను సరి చూసుకోవాలని, రైతులు నిర్ధేశిత షెడ్యూల్‌ప్రకారం కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకు వచ్చేలా రూపొందించిన ప్రణాళిక అమలు చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు నిమిత్తం అవసరమైన వాహనాలు అందుబాటులో ఉంచి సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి సంబంధిత మిల్లర్లకు కేటాయించాలని, రైస్ మిల్లు వద్ద ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కోత కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మెనేజర్ శ్రీకాంత్ రెడ్డి, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ సంబంధిత శాఖ అధికారులు తదితరులున్నారు.

